తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
09-06-2026
మంగళవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 122
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
www.siridaily.com
సిరి People's Voice వార్తపత్రిక
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
epaper.siridaily.com
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575



## ఖైదీల జీవితాల్లో కొత్త వెలుగులు!

### మానవీయ కోణంలో రేవంత్ సర్కార్ నిర్ణయం

- ప్రత్యేక క్షమాభిక్షతో 92 మంది జీవిత ఖైదీల విడుదల
- జైలు గోడల మధ్య వికసించిన సరికొత్త జీవితాలు
- సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పక్కా మార్గదర్శకాలతో అర్హుల గుర్తింపు
- ఏడాదికి మూడుసార్లు సమీక్షించేలా సరికొత్త వ్యవస్థ
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇది రెండో మానవీయ ఉపశమన చర్య
- గతంలోనూ 213 మంది ఖైదీల విముక్తి

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంగా ప్రశంసలు అందుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్.. మరోసారి తన మానవీయ కోణాన్ని చాటుకుంటూ జైలు ఖైదీల జీవితాల్లో సరికొత్త వెలుగులను నింపింది. దీర్ఘకాలంగా జైలు గోడల మధ్య మగ్గుతూ, తాము చేసిన తప్పులకు పశ్చాత్తాపపడుతూ సత్ప్రవర్తనతో జీవిస్తున్న జీవిత ఖైదీలకు రేవంత్ సర్కార్ పెద్ద ఉపశమనాన్ని ప్రసాదించింది. ప్రభుత్వం సవరించిన ముందస్తు విడుదల విధానం కింద ప్రత్యేక క్షమాభిక్షను మంజూరు చేయడంతో, 86 మంది పురుషులు, ఆరుగురు మహిళలతో కూడిన మొత్తం 92 మంది జీవిత ఖైదీలు ఇటీవల

మిగతా 2వ పేజీలో..

# పెన్షన్ రిలీజ్..
# టెన్షన్ రిలీఫ్!

'సిరి' కథనంతో ఖాతాల్లోకి చేరిన నిధులు

విద్యుత్ శాఖ పెన్షనర్లకు భారీ ఊరట..

### సోమవారం మధ్యాహ్నానికే అకౌంట్లలో డబ్బులు


- ట్రాన్స్‌కో, డిస్కం, జెన్‌కోలలో కలిపి రూ. 180 కోట్లు విడుదల
- వృద్ధులకు ఆసరా ఆపడంపై 'సిరి' వార్తతో తక్షణం స్పందించిన సీఎంఓ
- పెన్షన్ నిలుపుదలకు కారణమైన సీనియర్ ఐఏఎస్ అధికారిపై సీఎం ఆగ్రహం?
- తప్పుడు సలహాలతో ప్రభుత్వాన్ని ఇబ్బంది పెడుతున్నారని అసహనం
- విద్యుత్ సౌధలో ట్రాన్స్‌కో సీఎండీతో పవర్ జాక్ నేతల భేటీ.. యాజమాన్యంపై ఫైర్
- సీఎండీకి మొబైల్‌సలో 'సిరి' కథనాన్ని చూపించి నిలదీసిన యూనియన్ నేతలు

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:** తెలంగాణలోని విద్యుత్ శాఖ పెన్షనర్ల ఆవేదనపై యంత్రాంగం ఎట్టకేలకు స్పందించింది. పెన్షన్ నిలుపుదల వల్ల వృద్ధులు పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ 'సిరి' దినపత్రిక ప్రచురించిన వాస్తవ కథనంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం కదిలింది. వృద్ధాప్యంలో ఆసరా ఇవ్వాల్సిన అధికారులే ఇలా పగబట్టినట్లు వ్యవహరించడంపై సీఎంఓ వర్గాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సోమవారం విద్యుత్ శాఖ పెన్షనర్ల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయి. ట్రాన్స్‌కో, డిస్కం, జెన్‌కోలలో కలిపి మొత్తం రూ. 180 కోట్ల పెన్షన్ విడుదలయ్యేలా సీఎంఓ నుంచి స్పష్టమైన ఆదేశాలు వెలువడ్డాయి. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం నాటికే బ్యాంకుల వద్ద వృద్ధులు తమ పెన్షన్ తీసుకుని, ఊపిరి పీల్చుకున్నారు. పెన్షనర్ల మాటామంతిలో 'సిరి' వార్త ఇంపాక్ట్ గురించే ప్రధానంగా చర్చ జరిగింది.

**ఆ ఐఏఎస్‌పై ముఖ్యమంత్రి సీరియస్?!**

విద్యుత్ శాఖలోని పెన్షనర్లకు పెన్షన్ ఆగిపోయేలా చేసిన ఆ సీనియర్ ఐఏఎస్ అధికారిపై ముఖ్యమంత్రి

మిగతా 2వ పేజీలో..





## సంక్షేమ రాజ్య నిర్మాణం.. ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణలో 'నాలెడ్జ్' విప్లవం
- రూ.110 కోట్లతో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్
- రూ.25 కోట్లతో ఎస్సీ హాస్టల్ పునరుద్ధరణ
- ఉద్యోగాల నోటిఫికేషన్లతో పాటు ఉచిత డిజిటల్ కోచింగ్
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్, జూన్ 8 సిరి న్యూస్::** ప్రజా ప్రభుత్వం తెలంగాణలో సంక్షేమ రాజ్యం నిర్మించే దిశగా కృతనిశ్చయంతో పనిచేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద రూ.110 కోట్ల అంచనాలతో నిర్మించనున్న బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్, నింబోలి అడ్డా వద్ద రూ.25 కోట్ల అంచనాలతో నిర్మించనున్న ఎస్సీ హాస్టల్‌కు సంబంధించి స్థల

మిగతా 3వ పేజీలో..

## పదేళ్ల పల్లె కష్టం.. ఒక్కరోజులో బుగ్గిపాలు!

- ఎన్‌హెచ్167పై హరిత విధ్వంసం
- ముకుందాపురం వద్ద జాతీయ రహదారిపై పచ్చని వృక్షాల నరికివేత
- కంటికి రెప్పలా కాపాడుకున్న చెట్లు నేలకొరగడంతో గ్రామస్తుల ఆగ్రహం

2



## రేవంత్ హిట్లర్ వ్యాఖ్యలపై కేటీఆర్ ఫైర్



- నియంత వారసత్వాన్ని పాటిస్తున్న సీఎం
- సీఎంవి ఫాసిస్టు విధానాలు
- కాంగ్రెస్‌వి ద్వంద్వ విధానాలు
- ఏఐసీసీని ఆల్ ఇండియా నాజీ పార్టీగా మార్చుకోవాలి
- రాహుల్ ని టార్గెట్ చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

**హైదరాబాద్, జూన్ 8 సిరి న్యూస్::** ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ అగ్రనాయకత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏఐసీసీ తన సిద్ధాంతాల ముసుగును తొలగించి అధికారికంగా తన పేరును ఆల్ ఇండియా నాజీ పార్టీగా మార్చుకోవాలన్నారు. 'ఎక్స్' వేదికగా కేటీఆర్ నేరుగా లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్

మిగతా 2వ పేజీలో..

## మహిళా శక్తి మహాసభకు సర్వం సిద్ధం

- మహిళల ఆర్థిక సాధికారతకు చారిత్రక మైలురాయి
- మహిళా శక్తి మహాసభను విజయవంతం చేయండి
- రాష్ట్ర మహిళలకు మంత్రులు సీతక్క ,పొన్నం ప్రభాకర్ పిలుపు

2







## ఎబోలా వ్యాప్తిపై ఆరోగ్య శాఖ అప్రమత్తం

- విదేశ ప్రయాణికులు రాకపై ప్రత్యేక నిఘా
- ఎబోలా లక్షనాలు ఉంటే గుర్తించి గాంధీకి తరలింపు
- వ్యాధి లక్షణాలు ఉంటే సమాచారం ఇవ్వాల్సిందే
- అధికారులతో సమీక్షించిన వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర

**హైదరాబాద్, జూన్ 8:** కాంగో, ఉగాండా, దక్షిణ సూడాన్ దేశాల్లో ఎబోలా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో.. రాష్ట్రంలో చేపట్టిన ముందస్తు జాగ్రత్తలు,

మిగతా 3వ పేజీలో..




## పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ

- సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసుల సహకారం
- అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి

3




## రైతు డిస్కం తెచ్చిన తంటా.. మొదటికే మోసం వచ్చిందంట!

- ప్రభుత్వ ఉద్యోగుల్లాగే తమకూ ఒకటో తేదీనే జీతాలు ఇవ్వాలి
- నష్టాల్లో ఉన్న సంస్థలకు ఒకటో తేదీన వేతనాల చెల్లింపు సాధ్యమేనా?
- ఉద్యోగులు ఏకమై పోరాడితే యాజమాన్యాల పరిస్థితి ఏంటన్న దానిపై ఉత్కంఠ

2

## గురుకులాల్లో అడ్మిషన్ల నుంచి పూర్తి పారదర్శకత పాటించాలి

- విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్యపై రాజీ లేదు
- ఫుడ్ పాయిజన్ ఘటనలకు తావులేకుండా పకడ్బందీ చర్యలు
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సమీక్ష



**హైదరాబాద్, జూన్ 8 సిరి న్యూస్::** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు రాష్ట్రంలోని పేద, దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే జ్ఞాన కేంద్రాలని, విద్యార్థుల భద్రత, నాణ్యమైన విద్య, పోషకాహార విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మిగతా 3వ పేజీలో..

# మహిళా శక్తి మహాసభకు సర్వం సిద్ధం

**హైదరాబాద్, జూన్ 8 సిరి న్యూస్::**
తెలంగాణ మహిళా సాధికారత చరిత్రలో మరో సువర్ణ అధ్యాయానికి హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదిక కానుంది. రాష్ట్రవ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల మహిళలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ నిర్వహిస్తున్న 'మహిళా శక్తి మహాసభ'కు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. మంగళవారం సాయంత్రం 4 గంటలకు జరగనున్న ఈ భారీ కార్యక్రమానికి రాష్ట్రం నలుమ□లల నుంచి సుమారు 25 వేల మంది మహిళలు హాజరుకానున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి విస్తరణ, వ్యాపారాభివృద్ధి, నిర్ణయాత్మక భాగస్వామ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లుగా అమలు చేస్తున్న కార్యక్రమాలకు ఈ మహాసభ ప్రతీకగా నిలవనుంది. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లను పరిశీలించారు. మహాసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మహిళా సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను, మహిళల ఆర్థికాభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఆయన సభలో వివరించనున్నారు. అదే వేదికపై మహిళా సంఘాలకు ప్రస్తుతం అందుతున్న రూ.5 లక్షల రుణ పరిమితిని రూ.10 లక్షలకు పెంచే కీలక నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. భ సందర్భంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద రూ.500 కోట్ల చెక్కులు, మహిళా సంఘాలు నిర్వహిస్తున్న ఆర్టీసీ అ□`దదె బస్సుల హైర్ చార్జీల కింద రూ.20.30 కోట్ల చెక్కులు పంపిణీ చేయనున్నారు. అదేవిధంగా కొత్త బస్సుల కొనుగోలు కోసం టీజీఎసఆర్టీసీకి రూ.199 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. మహిళా సంఘాల భాగస్వామ్యంతో కొనుగోలు చేసి ఆర్టీసీకి అ□`దదెకిచ్చిన 553 బస్సులను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించనున్నారు. మహిళల ఆర్థిక భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ వినూత్న నమూనా దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం ద్వారా మహిళలకు ఇప్పటివరకు కలిగిన రూ.10,700 కోట్లకు పైగా ఆర్థిక ప్రయోజనాలను సభలో వివరిస్తారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మహిళల జీవితాల్లో తీసుకొచ్చిన సానుకూల మార్పులను ప్రజలకు తెలియజేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మహిళలు తమ సంఘాలకు చెందిన సొంత బస్సుల్లో హైదరాబాద్‌కు చేరుకునేందుకు పరేడ్ గ్రౌండ్‌లో సభ ఏర్పాట్లను మంత్రులు దనసరి అనసూయ సీతక్క, పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సభను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. మహిళల రాకపోకలు, తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్దిదారులుగా కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపించే భాగస్వాములుగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంఘాల బలోపేతం, ఆర్థిక స్వావలంబన, సూక్ష్మ వ్యాపారాల విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపునకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఈ మహాసభలో భాగస్వామ్యం కావాలని, మహిళా ఐక్యత, ఆత్మవిశ్వాసం, ఆర్థిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పే ఈ చారిత్రక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రులు సీతక్క, పొన్నం

# రైతు డిస్కం తెచ్చిన తంటా.. మొదటికే మోసం వచ్చిందంట!

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**
రాష్ట్రంలో కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు చేయాలన్న అధికారుల అత్యుత్సాహం ఇప్పటికే ప్రభుత్వాన్ని అబాసుపాలు చేసింది. దానికి తోడు, కొత్త డిస్కంకు వ్యతిరేకంగా మాట్లాడారన్న కక్షతో పెన్షనర్ల పెన్షన్ నిలిపివేయడం ఇప్పుడు విద్యుత్ శాఖ ఉద్యోగుల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమైంది. న్యాయంగా ఒకటో తేదీనే చెల్లించాల్సిన పెన్షన్‌ను నిలిపివేయడం.. విద్యుత్ శాఖలో సరికొత్త ఉద్యమానికి తెరలేపుతోంది. ఒక అధికారి ప్రదర్శించిన అక్కరలేని ఆగ్రహం ఇప్పుడు ట్రాన్స్‌కో, డిస్కం, జెన్‌కో యాజమాన్యాలకు పెద్ద తలనొప్పిగా పరిణమించింది.

**మొదటి తేదీనే జీతమివ్వాలి..**
తెలంగాణలోని ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కం ఉద్యోగులంతా ఇప్పుడు 'మొదటి తేదీనే జీతం ఇవ్వాలి' అనే కొత్త నినాదాన్ని అందుకున్నారు. పెన్షనర్లకు ఒకటో తేదీన పెన్షన్ చెల్లించకపోవడమే దీనికి ప్రధాన కారణం. ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి తీసుకున్న అనాలోచిత నిర్ణయం.. ఏళ్ల తరబడి సాఫీగా సాగుతున్న వ్యవస్థలో చిచ్చుపెట్టింది.

**ఒకటో తేదీన సాధ్యమేనా?**
విద్యుత్ శాఖలోని ఉద్యోగులందరికీ ఒకటో తేదీన జీతాలు చెల్లించడం సాధ్యమేనా? అన్న కొత్త ప్రశ్న ఇప్పుడు తెరపైకి వచ్చింది. విద్యుత్ సంస్థల ఆర్థిక పరిస్థితి ఆధారంగానే ఇక్కడ జీతాల చెల్లింపులు జరుగుతాయి. ముందుగా ఆర్టిజన్లకు, పెన్షనర్లకు చెల్లించడం ఆనవాయితీ. ఆ తర్వాత ఓఅండ్ఎం కార్మికులకు, చివరగా ప్రొవిన్షియల్ అధికారులకు జీతాలు ఇస్తుంటారు. ఒక్కోసారి అధికారులకు 15వ తేదీ వరకు కూడా జాప్యం జరిగేది. సంస్థ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకున్న ఉద్యోగులు.. 15వ తేదీన జీతం వచ్చినా ఎన్నడూ యాజమాన్య నిర్ణయాలను వ్యతిరేకించలేదు, ఉద్యమించలేదు. కానీ, ఈ మే నెలలో ఉద్దేశపూర్వకంగా పెన్షన్లు ఆపడంతో.. ఆర్టిజన్లు, ఓ అండ్ ఎం సిబ్బంది, ప్రొవిన్షియల్ అధికారులు, పెన్షనర్లు అంతా ఏకమయ్యారు. తమకూ ఒకటో తేదీనే జీతాలు ఇవ్వాల్సిందేనని పట్టుబడుతున్నారు.

**కార్మికులు ఏకమైతే పరిస్థితి ఏంటి?**
ఒక్క నెల పెన్షన్ విషయంలో ఓ ఐఏఎస్ చేసిన తప్పిదం.. ఇప్పుడు విద్యుత్ శాఖలోని అన్ని వర్గాలను ఏకం చేసింది. వారంతా ఒకటో తేదీ జీతం డిమాండ్‌పై మొండిగా ముందుకు వెళ్తే యాజమాన్యాల పరిస్థితి ఏంటన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇప్పటికే విద్యుత్ సంస్థలు కోట్ల రూపాయల నష్టాల్లో ఉన్నాయి. ప్రతినెలా అప్పులు తెచ్చి సంస్థను నెట్టుకొస్తున్న పరిస్థితి. ఇలాంటి తరుణంలో ఒకటో తేదీకే నిధుల సమీకరణ అంత సులువు కాదు. కానీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నప్పుడు.. తమకెందుకు ఇవ్వరని విద్యుత్ ఉద్యోగులు వాదిస్తున్నారు. పెన్షన్ నిలుపుదల వ్యవహారంతో రగిలిపోతున్న ఉద్యోగ సంఘాలు.. ఈ డిమాండ్‌తో సమ్మె సైరన్ మోగిస్తే ఎలాగన్నది యాజమాన్యాలకు అంతుచిక్కడం లేదు. ఏది ఏమైనా, ఒక ఐఏఎస్ అధికారి తీసుకున్న తప్పుడు నిర్ణయం విద్యుత్ శాఖలో పెను తుఫానుకు దారితీసేలా కనిపిస్తోంది.

# ఎబోలా వ్యాప్తిపై ఆరోగ్య శాఖ అప్రమత్తం

**మొదటిపేజీ తరువాయి**
పర్యవేక్షణ చర్యలు, వివిధ శాఖల మధ్య సమన్వయం, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్, తదితర అంశాలపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం సెక్రటేరియట్‌లో సమీక్ష చేశారు. ఎబోలా ప్రభావిత దేశాల నుంచి రాష్టానికి వచ్చే దేశ, విదేశీ ప్రయాణికులపై ప్రత్యేక నిఘా కొనసాగుతున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. శంషాబాద్ విమానాశ్రయంలో అమలులో ఉన్న స్క్రీనింగ్, సర్వైలెన్స్ వ్యవస్థలను మరింత బలోపేతం చేశామని తెలిపారు. ప్రభావిత దేశాల నుంచి వచ్చిన ప్రయాణికుల వివరాలను సేకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని 21 రోజుల పాటు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు. అనుమానిత లక్షణాలు కనిపించిన వారిని వెంటనే గుర్తించి, గాంధీ హాస్పిటల్‌లో ఐసోలేషన్‌లో ఉంచుతున్నామని తెలిపారు. ఇప్పటి వరకూ ఇద్దరు అనుమానితులను గాంధీలో ఐసోలేషన్‌లో ఉంచి, వారి సాంపిల్స్‌ను టెస్టుల కోసం పూణెలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపించగా.. అక్కడ చేసిన టెస్టుల్లో వారి ఇద్దరికీ వైరస్ నెగిటివ్ వచ్చిందని మంత్రికి వివరించారు. సీఎంఆర్ సూచన మేరకు వారి సాంపిల్స్‌ను మరోసారి సేకరించి టెస్టుల కోసం పూణెలోని ఎనఐవీకి పంపించామని చెప్పారు. రెండోసారి నెగిటివ్ వస్తే, వారిని ఐసోలేషన్‌లో నుండి డిశ్చార్జ్ చేస్తామన్నారు. అనుమానిత సాంపిల్స్ సేకరణ, టెస్టులు చేయడంలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని మంత్రి సూచించారు. ఆరోగ్యశాఖకు అవసరమైన సహకారం అందించాలని సీసీఎంబీ డైరెక్టర్‌ను మంత్రి కోరారు. ఐసీఎంఆర్ నుంచి ఎబోలా టెస్టింగ్ కిట్లు వచ్చాయని, టెస్టులు చేయడం ప్రారంభించామని సీసీఎంబీ డైరెక్టర్, డాక్టర్ వినయ్ నందికూరి తెలిపారు. సాంపిల్ వచ్చిన వెంటనే టెస్టులు చేసి, ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం ఇస్తామని ఆయన వివరించారు. విదేశాల నుంచి వచ్చే కొంత మంది ప్రయాణికులు తమకు ఇచ్చిన అడ్రస్‌లో ఉండడం లేదని అధికారులు మంత్రికి తెలిపారు. ఈ అంశంపై మంత్రి సీరియస్‌గా స్పందించారు. ఎబోల ప్రభావిత దేశాల నుంచి వచ్చే ప్రయాణికులు తమ చిరునామా, ఫోన్ నంబర్ తదితర వివరాలను కచ్చితంగా, సక్రమంగా అందించాల్సిందేనని మంత్రి స్పష్టం చేశారు. తప్పుడు వివరాలు అందించడం లేదా వాస్తవాలను దాచిపెట్టడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణించాలని అధికారులకు సూచించారు. తప్పు సమాచారం ఇచ్చే వారిపై ఎపిడెమిక్ డిసీజెస్ యాక్ట్ సహా వర్తించే చట్టాల ప్రకారం కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. తప్పుడు సమాచారం అందించినట్లయితే చట్టపరమైన చర్యలు, కేసుల నమోదు వంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందనే విషయాన్ని శంషాబాద్ విమానాశ్రయంలోనే ప్రయాణికులకు స్పష్టంగా తెలియజేయాలని మంత్రి సూచించారు. విదేశీ ప్రయాణికులతో సమర్థవంతంగా కమ□యనికేట్ చేసేందుకు ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ సహకారం తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఎబోలా ప్రభావిత దేశాల్లో ఎక్కువగా మాట్లాడే ఫ్రెంచ్, అరబిక్, స్వాహిలి సహా అవసరమైన విదేశీ భాషల్లో మాట్లాడగల సిబ్బందిని మ□డు షిఫ్టుల్లో, 24 గంటలపాటు విమానాశ్రయంలో అందుబాటులో ఉంచి పర్యవేక్షణ, సమాచార సేకరణ పక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కాంటాక్ట్ ట్రేసింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆరోగ్యశాఖ, జీహెచ్ఎంసీ, విమానాశ్రయ అధికారులు, పోలీసు శాఖ తదితర విభాగాల మధ్య సమన్వయాన్ని పెంచాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో ఎబోలా వ్యాధి నివారణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు. పరిస్థితిని ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, కేంద్ర ఆరోగ్యశాఖ, ఐసీఎంఆర్ మార్గదర్శకాల ప్రకారం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. ప్రజలు అపోహలను నమ్మకుండా అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని సూచించారు. సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ సంతోష్, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్, సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ వినయ్ నందికూరి, సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సంతోష్ చౌహాన్, కేంద్ర ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ కుమార్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పావని, జీఎంఆర్ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ సంజయ్ కుమార్, జీహెచ్ఎంసీ చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, హైదరాబాద్ డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి, రంగారెడ్డి డీఎంహెచ్‌వో డాక్టర్ స్వర్ణకుమారి, ఐడీఎస్‌పీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శివ బాలాజీ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ నుంచి డీసీపీ శిల్పవల్లి, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు రాకేశ్ రంజన్, అన్న మేరీ ప్రతినిధులు పాల్గొన్నారు.




# రేవంత్ హిట్లర్ వ్యాఖ్యలపై కేటీఆర్ ఫైర్

**మొదటిపేజీ తరువాయి**
గాంధీని టార్గెట్ చేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ ఇచ్చే జాతీయ నినాదం "మొహబ్బత్ కీ దుకాన్" కాస్తా, ఆయన స్వయంగా ఎంపిక చేసిన ముఖ్యమంత్రి క్రూర నియంత వారసత్వాన్ని అక్కున చేర్చుకోవడంతో తెలంగాణలో "హిట్లర్ కా మకాన్" (హిట్లర్ ఇల్లు) గా మారిపోయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నైతికతలోని ద్వంద్వ ప్రమాణాలను ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ పాలనా విధానాలకు, స్థానిక కూల్చివేతలకు జర్మన్ నియంత అడాల్ఫ్ హిట్లర్, ఆయన "హంతక ముఠా" స్ఫూర్తి అని బహిరంగంగా పేర్కొనడంతో ఈ రాజకీయ వివాదం చెలరేగింది. అంతేకాకుండా, ఈ స్థానిక కూల్చివేతలను అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాల విధ్వంసంతో ఎంతో గర్వంగా పోల్చడం తీవ్ర విమర్శలకు దారితీసింది. ఈ పరిణామాలపై స్పందించిన కేటీఆర్.. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు వారి ఫాసిస్టు పాలనా ఆలోచనా విధానానికి నిదర్శనమని, ఇది దేశ పునాది విలువలపై జరిగిన క్షమించరాని దాడి అని మండిపడ్డారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ వహిస్తున్న వ్యూహాత్మక మౌనాన్ని వీడాలని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రిని మందలించకపోతే, ఆ నియంతృత్వ పద్ధతులను అధిష్టానం సమర్థించినట్లే అవుతుందని హెచ్చరిం చారు. "డియర్ రాహుల్ గాంధీ జీ.. మీ 'మొహబ్బత్ కీ దుకాన్' అధికారికంగా 'హిట్లర్ కా మకాన్' అయిందా..? తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా క్రూర హిట్లర్‌ను కీర్తిస్తూ, అతని 'హంతక ముఠా'లను పాలనా స్ఫూర్తిగా పేర్కొంటుంటే.. మీరు మౌనంగా ఉంటూ, ఢిల్లీలో రాజ్యాంగానికి తానే స్వయంప్రకటిత రక్షకుడినని ఎలా చెప్పుకుంటారు?" అని కేటీఆర్ తన పోస్ట్‌లో నిలదీశారు. ఒక ప్రజాస్వామ్య నాయకుడు నిజమైన రాజనీతిజ్ఞుల నుండి స్ఫూర్తి పొందుతాడని, కేవలం అధికారం తలకెక్కిన, పారనాయిడ్ పాలకుడు మాత్రమే క్రూర నియంతల నుంచి పాఠాలు వెతుక్కుంటాడని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేంద్ర కాంగ్రెస్ నాయకత్వంపై విమర్శలను మరింత తీవ్రం చేస్తూ.. నియంతృత్వ పద్ధతులను పండగ చేసుకోవడం, స్థానిక నివాసాలను యుద్ధ ప్రాంతాలలా మార్చడమే ఆ పార్టీ అసలు సిసలైన పాలనా బ్లూ ప్రింట్ అయితే వారు సిద్ధాంతాల ముసుగును పూర్తిగా తొలగించుకోవాలని కేటీఆర్ సూచించారు. నియంతృత్వ పద్ధతులను సెలబ్రేట్ చేసుకోవడం, స్థానిక కూల్చివేతలను అంతర్జాతీయ యుద్ధ ప్రాంతాల విధ్వంసంతో గర్వంగా పోల్చడమే మీ పార్టీ అసలు పాలనా విధానం అయితే ఏఐసీసీ తన సిద్ధాంతాల ముసుగును తీసివేసి ఆల్ ఇండియా నాజీ పార్టీగా పేరు మార్చుకోవాలి. మీ మౌనం ఈ వ్యాఖ్యలను అంగీకరించినట్లే అవుతుంది. దేశం మొత్తం మిమ్మల్ని గమనిస్తోంది అని కేటీఆర్ ముగించారు.

# పదేళ్ల పల్లె కష్టం.. ఒక్కరోజులో బుగ్గిపాలు!

**నల్గొండ, సిరి న్యూస్:**
పదేళ్ల పాటు ఆ పల్లె ప్రజలు కష్టపడి పెంచిన చెట్లను కొందరు స్థానికులు ఒక్కరోజులో కాలరాశారు. నల్గొండ జిల్లా ముకుందాపురం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి ఎన్‌హెచ్167 పై జరిగిన 'హరిత విధ్వంసం' పట్ల గ్రామస్తులు ఉవ్వెత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. ముకుందాపురం గ్రామస్తులు పదేళ్ల క్రితం జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటారు. వాటిని సంరక్షించేందుకు కొందరు దాతలు ముందుకొచ్చి కంచెలు కూడా ఏర్పాటు చేశారు. గ్రామస్తులంతా ఏకమై పదేళ్ల పాటు ఆ మొక్కలను కంటికి రెప్పలా కాపాడుకోగా.. అవి దట్టమైన వృక్షాలుగా ఎదిగాయి. అటువైపు వెళ్లే ప్రయాణికులకు దారిపొడవునా పచ్చదనంతో ఆహ్లాదాన్ని పంచుతూ చూపరులను కట్టిపడేసేలా ఆ ప్రాంతాన్ని తీర్చిదిద్దారు. కానీ, ఇటీవల ఆ దారిన వెళ్తున్న హై టెన్షన్ విద్యుత్ లైన్‌కు అడ్డుగా ఉన్నాయనే సాకుతో కొందరు ఆ చెట్లను వేర్లతో సహా పీకేశారు. దీంతో గ్రామస్తుల పదేళ్ల కష్టం ఒక్కరోజులోనే కళ్లముందే కుప్పకూలిపోయింది.

**కొమ్మలు కొట్టాల్సింది పోయి..**
సహజంగా విద్యుత్ లైన్లకు చెట్లు అడ్డుగా వస్తే.. కేవలం కొమ్మలను మాత్రమే నరుకుతారు. కానీ, ముకుందాపురం గ్రామంలో కొందరు ఏకంగా జేసీబీలను తీసుకొచ్చి చెట్లను కూకటివేళ్లతో పెకలించడంపై స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఇంతటి భారీ స్థాయిలో హరిత విధ్వంసం జరిగినా, చెట్లను పీకేసిన సంబంధిత అధికారులపై రెవెన్యూ లేదా అటవీ అధికారులు ఇప్పటివరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం గమనార్హం. పర్యావరణాన్ని నాశనం చేసిన విద్యుత్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# పెన్షన్ రిలీజ్.. టెన్షన్ రిలీఫ్!

**మొదటిపేజీ తరువాయి**
తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. అటు రైతు డిస్కం విషయంలోనూ ప్రభుత్వాన్ని సందిగ్ధంలో పడేయడమే కాకుండా, విద్యుత్ వ్యవస్థలో అంతా తానై వ్యవహరిస్తున్న సదరు అధికారి తీరు వల్ల జరిగిన నష్టంపై సీఎం అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. సలహాలు ఇవ్వడం, ఆ సలహాలను నమ్మి ప్రభుత్వం ఇబ్బందుల పాలు కావడం పరిపాటిగా మారిందన్న విషయాన్ని సీఎం స్వయంగా ప్రస్తావించినట్లు సమాచారం. ఈ వ్యవహారం ఇప్పుడు విద్యుత్ వర్గాల్లో దావానలంలా వ్యాపించి, తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**'సిరి'కున్న బాధ్యత మీకు లేదా?**
అంతకుముందు సోమవారం ఉదయం విద్యుత్ సౌధలో పవర్ జాక్ నేతలు.. ట్రాన్స్‌కో సీఎండీతో సమావేశమయ్యారు. పెన్షన్ ఆపి వృద్ధులను ఇబ్బందుల పాలు చేయడం ఏమాత్రం న్యాయమని యూనియన్ నేతలు యాజమాన్యాన్ని నిలదీశారు. 'సిరి' పత్రికలో పెన్షనర్ల కష్టం కళ్లకు కట్టినట్లు వచ్చిందని, ఒక పత్రికకు ఉన్న సామాజిక బాధ్యత, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పట్ల యాజమాన్యానికి ఎందుకు లేకుండా పోయిందని ప్రశ్నించారు. సంస్థ కోసం పనిచేసిన వారికి కనీస గౌరవం ఇవ్వకపోగా, కావాలనే పెన్షన్ ఆపేశారని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలంతా తమ మొబైల్ ఫోన్లలో 'సిరి' కథనాన్ని మూకుమ్మడిగా ట్రాన్స్‌కో సీఎండీకి చూపించి నిరసన వ్యక్తం చేశారు.

# ఖైదీల జీవితాల్లో కొత్త వెలుగులు!

**మొదటిపేజీ తరువాయి**
చెర్లపల్లి సెంట్రల్ జైలు నుంచి స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ విడుదల కానున్నారు. సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా రేవంత్ సర్కార్ అత్యంత పారదర్శకంగా రూపొందించిన మార్గదర్శకాల ప్రకారమే ఈ లబ్ధిదారులు అర్హులుగా గుర్తించబడటం విశేషం.

**నిబంధనల ప్రకారమే ఎంపిక!**
ఖైదీల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలన్న రేవంత్ సర్కార్ ఆదేశాలతో.. తెలంగాణ జైళ్ల శాఖ ఫిబ్రవరి 1 నాటికి అర్హులైన జీవిత ఖైదీలను గుర్తించి, క్షుణ్ణంగా పరిశీలన జరిపి ఆ జాబితాను ప్రభుత్వానికి సమర్పించింది. ఈ ప్రతిపాదనలను కేవలం ఒకే దశలో కాకుండా పలు స్థాయిలలో నిశితంగా పరిశీలించారు. మొదట జైలు సూపరింటెండెంట్ల వద్ద, ఆ తర్వాత జైలు అధికారులతో కూడిన అంతర్గత కమిటీ ఈ లిస్ట్‌ను ధృవీకరించింది. అనంతరం, సీనియర్ హోం, న్యాయ శాఖ అధికారులు మరియు జైళ్ల డైరెక్టర్ జనరల్‌తో కూడిన ఉన్నత స్థాయి 'స్థాయీ కమిటీ' పరిశీలనకు తీసుకురావడంతో సహా అన్ని వైపులా చట్టబద్ధమైన తనిఖీలు పూర్తి చేశారు.

**మానవీయ ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్**
సమీక్ష అనంతరం ఈ మానవీయ ప్రతిపాదనకు రేవంత్ రెడ్డి కేబినెట్ పూర్తి స్థాయిలో ఆమోదం తెలిపింది. కేబినెట్ గ్రీన్ సిగ్నల్ లభించిన తర్వాత తుది అనుమతి కోసం ఈ ఫైల్‌ను తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాకు పంపారు. ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా మరియు జైళ్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎన్. మురళీ బాబులు గవర్నర్‌కు ఖైదీల సత్ప్రవర్తన, అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాలను నివేదించగా, ఆయన ఈ శిక్ష తగ్గింపు ప్రతిపాదనను హర్షిస్తూ తక్షణమే ఆమోదముద్ర వేశారు.

**ఖైదీల విడుదల కోసం**
**'శాశ్వత పాలసీ' తెచ్చిన ఘనత రేవంత్‌దే**
గతంలో ఖైదీల ముందస్తు విడుదల అనేది ఎప్పుడు జరుగుతుందో తెలియని గందరగోళ పరిస్థితి ఉండేది. కానీ, రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఖైదీల ముందస్తు విడుదల కోసం ఒక శాశ్వత విధానాన్ని ఏర్పాటు చేస్తూ అక్టోబర్ 2025లోనే చారిత్రాత్మక ఉత్తర్వులు జారీ చేసింది. శిక్షా తగ్గింపు కేసులను పరిశీలించడానికి స్పష్టమైన కాలపరిమితులను పాటించాలని సుప్రీంకోర్టు




రాష్ట్రాలను ఆదేశించిన తర్వాత, రేవంత్ సర్కార్ అత్యంత వేగంగా స్పందించి ఈ శాశ్వత విధానాన్ని రూపొందించింది. ఈ సరికొత్త సిస్టమ్ ప్రకారం తెలంగాణ ప్రభుత్వం ఇప్పుడు అర్హత ఉన్న కేసులను సంవత్సరానికి మూడుసార్లు.. అంటే ప్రతి ఏటా ఫిబ్రవరి 1, జూన్ 1 మరియు అక్టోబర్ 1 తేదీలలో క్రమం తప్పకుండా సమీక్షిస్తూ ఖైదీల జీవితాలకు భరోసా ఇస్తోంది.

**కాంగ్రెస్ హయాంలో ఇది రెండో పెద్ద ఊరట**
రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జైలు ఖైదీల విషయంలో తీసుకున్న రెండో భారీ శిక్షా తగ్గింపు చర్య ఇది కావడం గమనార్హం. గతంలో అంటే 2024 జూలై నెలలో కూడా రేవంత్ సర్కార్ మానవత్వంతో ఆలోచించి, ఏకంగా 178 మంది పురుషులు, 35 మంది మహిళలతో కూడిన మొత్తం 213 మంది దోషులకు ప్రత్యేక శిక్షా తగ్గింపును మంజూరు చేసింది. దాంతో వారంతా తెలంగాణవ్యాప్తంగా ఉన్న వివిధ జైళ్ల నుంచి విడుదలై తమ కుటుంబాలను చేరుకున్నారు.

**సమాజంలో పునరావాసానికి కొత్త మార్గం**
సత్ప్రవర్తన మరియు చట్టబద్ధమైన ప్రమాణాల ఆధారంగా అర్హులైన ఖైదీలను ఇలా క్రమానుగతంగా విడుదల చేయడం వల్ల జైళ్లలో రద్దీ తగ్గడంతో పాటు, వారు తప్పులు దిద్దుకుని సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా తిరిగి కలిసిపోవడానికి (పునరావాసం) ఎంతగానో సహాయపడుతుందని జైలు అధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. జైలు పాలై జీవితాలు చీకటమయమయ్యాయని ఆందోళన చెందిన ఎందరో ఖైదీల కుటుంబాల్లో.. రేవంత్ సర్కార్ తీసుకున్న ఈ ఉదార నిర్ణయం మళ్లీ సంతోషాన్ని, సరికొత్త ఆశల వెలుగులను నింపింది. ప్రభుత్వం చూపిన ఈ చొరవపై సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

**డాక్యుమెంట్ పోయినది**
ఎం. అనిల్ కుమార్, తండ్రి ఎం. సత్యనారాయణ మూర్తి, ప్రస్తుత నివాసం విల్లా నం. 328, పటేల్‌గూడ గ్రామం, అమీన్‌పూర్ మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ–502319 వాసినైన నేను నం. 6624/2004, తేది: 30–10–2004 కలిగిన సేల్‌డీడ్‌ను 02–06–2026న జిరాక్స్ నిమిత్తం ద్విచక్రవాహనంపై పటేల్‌గూడ నుండి అమీన్‌పూర్‌కు ప్రయాణిస్తుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికినచో దిగువ నెంబర్‌ను సంప్రదించగలరు. సెల్: 9010195677

# సంక్షేమ రాజ్య నిర్మాణం.. ప్రజాప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

పరిశీలన అనంతరం ఆయన మాట్లాడారు. ఇప్పటికే ఈ రెండు భవనాలకు సంబంధించి ఆర్థిక, పాలనాపరమైన అనుమతులు మంజూరయ్యాయని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ భవనాలు కేవలం భౌతికంగా కనిపించే కట్టడాలు మాత్రమే కాదు.. వేలాది మంది విద్యార్థుల విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి ఉపయోగపడే ఆధునిక దేవాలయాలని ఆయన అన్నారు.
రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకుల కోచింగ్ కష్టాలను శాశ్వతంగా దూరం చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ బలమైన సంకల్పమని ఆయన స్పష్టం చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించ తలపెట్టిన 'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్' స్థలాన్ని, ఆ తర్వాత కాచిగూడలోని 'నింబోలి అడ్డా హాస్టల్' ప్రాంగణాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఉప ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను ట్యాంక్‌బండ్ దగ్గర సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, మరో 10 అంతస్తులతో నిర్మించనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అవతేకాక నింబోలి అడ్డా వద్ద మూడు అంతస్తులతో హాస్టల్ భవనాల నిర్మాణం దళిత, నిరుపేద వర్గాల చిరకాల వాంఛ అని చెప్పారు.
ఈ భవనాలను నిర్మించడం ద్వారా రాష్ట్రంలో జ్ఞానం పొందాలనుకునే అందరికీ పెద్ద ఎత్తున ఉపయోగపడతాయని చెప్పారు. ఈ భవనాల నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు పంపిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఫైనాన్స్ క్లియరెన్స్ చేసి పంపించడం జరిగిందన్నారు. నాలెడ్జ్ సెంటర్‌లో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, కాన్ఫరెన్స్ హాల్స్‌లో విజ్ఞానాన్ని పంచే అత్యుత్తమ వేదికలుగా నిలుస్తాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.
ఇక్కడ నిర్వహించే కార్యకలాపాలను డిజిటల్ వ్యవస్థతో మారుమూల ప్రాంతాలకు చేర్చేలా బలమైన సాంకేతిక వ్యవస్థను అందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత మేము చాలా స్పష్టంగా చెప్పాము.. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను నిర్మిస్తున్నట్లు ప్రకటించామని చెప్పారు.
పేద, బడుగు, బలహీన వర్గాలకు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు కోచింగ్ కోసం హైదరాబాద్ రాకుండా అక్కడే ప్రిపేర్ అయ్యేలా ఇవి ఉండబోతున్నాయి. భవిష్యత్తులో ఆయా శాసనసభ నియోజకవర్గాల్లోనే, అక్కడే వాళ్లకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేస్తాం. బెస్ట్ ఆఫ్ ది బెస్ట్ లెక్చరర్స్ ఇక్కడి నుంచి పాఠాలు చెబుతుంటే.. ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు ఉన్నచోట నుంచే కదలకుండా కోచింగ్‌ను పొందేలా ఈ సెంటర్లను ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు చెప్పారు. నాలెడ్జ్ సెంటర్ కేవలం ఒక భవనం మాత్రమే కాదని, కోట్లాది మంది విజ్ఞానాన్ని పెంపొందించుకునే ఒక నిరంతర విద్యా వేదికగా ఆయన అభివర్ణించారు. కూలీ నాలీ చేసుకునే తల్లిదండ్రులు, వ్యవసాయం చేసుకునే కుటుంబాలు, మధ్యతరగతి చిన్న వ్యాపారుల పిల్లలు.. పోటీ పరీక్షల కోచింగ్ కోసం హైదరాబాద్ వచ్చి ఇక్కడ వసతి ఖర్చుల భారాన్ని మోయలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం ముందుచూపుతో ఈ నిర్ణయం తీసుకుందన్నారు. కేవలం ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వడమే కాకుండా, నిరుద్యోగులు ఆయా ఉద్యోగాలను సాధించేలా రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కోచింగ్ సౌకర్యాన్ని ఈ నాలెడ్జ్ సెంటర్ ద్వారా అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లోని ఈ ప్రధాన సెంటర్ నుంచి బెస్ట్ లెక్చరర్స్ చెప్పే పాఠాలను.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గాల్లో నిర్మించబోయే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ల ద్వారా ఆన్‌లైన్‌లో, డిజిటల్ వ్యవస్థ ద్వారా విద్యార్థులు నేరుగా వీక్షించేలా ఇంటర్‌లింక్ చేస్తున్నట్లు వివరించారు. ట్యాంక్‌బండ్ వద్ద నిర్మించే ఈ భవన సముదాయంలో స్టడీ సర్కిల్స్, డిజిటల్ లైబ్రరీ, అత్యాధునిక కాన్ఫరెన్స్ హాళ్లు ఉంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మేధావులతో ఇక్కడ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పాత నిర్మాణాన్ని పూర్తిగా తొలగించడం కోసం రూ.5 కోట్ల నిధులను విడుదల చేసినట్లు చెప్పారు. గత ప్రభుత్వం 2016లోనే దీనికి శంకుస్థాపన చేసినప్పటికీ వివిధ కారణాల వల్ల నిర్మించలేకపోయిందన్నారు. మా ప్రజాప్రభుత్వం అత్యంత చిత్తశుద్ధితో ఈ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి సంకల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.110 కోట్లని, ఈ ఏడాదే పనులు వేగంగా జరగడానికి బడ్జెట్‌లోనే రూ.50 కోట్లను కేటాయించినట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమ ఆర్కిటెక్చర్, బెస్ట్ డిజైన్స్‌తో ఈ భవనాన్ని నిర్మించాల్సిందిగా సంక్షేమ శాఖకు ఆయన సూచించారు. ఉమ్మడి రాష్ట్ర కాలం నుంచి ఎంతో మంది పేద విద్యార్థులకు ఆశ్రయమిచ్చి, ఉన్నత ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దిన కాచిగూడలోని 'నింబోలి అడ్డా హాస్టల్'ను పూర్తిగా ఆధునికీకరించబోతున్నట్లు ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. బడ్జెట్ సమావేశాల్లోనే ఈ ప్రతిపాదనను ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ హాస్టల్‌కు 'బాబు జగ్జీవన్ రామ్ నాలెడ్జ్ సెంటర్'గా నామకరణం చేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ కూడా విజ్ఞానాన్ని వ్యాప్తి చేసేలా మరొక అద్భుతమైన నాలెడ్జ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధమై ముందుకు వెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ పనులన్నింటినీ మరింత మెరుగ్గా ముందుకు తీసుకెళ్లడానికి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలపై మేధావులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థులు ఎవరైనా సరే తమ విలువైన సలహాలు, సూచనలను నిరభ్యంతరంగా సంక్షేమ శాఖ మంత్రికి ఇవ్వవచ్చని చెప్పారు. ఈ పర్యటనలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ దీపక్ జాన్, ఇతర సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# యూరియా యాప్‌తో రైతులకు మేలు

- అన్ని రాష్ట్రాల్లో అమలుకు ఆసక్తి
- ప్రశంసలు అందించిన కేంద్ర వ్యవసాయ శాఖ



హైదరాబాద్, జూన్ 8 సిరి న్యూస్::

రైతులకు పారదర్శకంగా ఎరువుల పంపిణీ చేయడం ద్వారా తెలంగాణ ఫర్టిలైజర్ యాప్‌కు దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుతున్నాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.
రాష్ట్ర ఫర్టిలైజర్ యాప్‌ను పొరుగు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు. తెలంగాణ నమూనాపై ప్రత్యేక యాప్‌ల రూపకల్పనకు ఇతర రాష్ట్రాలు చర్యలు చేపట్టాయని ఆయన వివరించారు. తెలంగాణ ఫర్టిలైజర్ యాప్ కేంద్ర వ్యవసాయ శాఖ ప్రశంసలు కూడా పొందిందని మంత్రి తుమ్మల గుర్తు చేశారు.
దేశవ్యాప్తంగా యూరియా ఎరువుల యాప్ అమలుకు కేంద్రం సన్నాహాలు చేస్తోందని వివరించారు. రెండు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ యాప్ అమలు చేస్తామన్నారు. యాప్‌లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.
దీంతో ఎరువులను మీ సేవా కేంద్రాల ద్వారా బుకింగ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. టెలిఫోన్ ద్వారా కూడా ఎరువుల బుకింగ్ సదుపాయం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. రైతుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశామని మంత్రి తుమ్మల తెలిపారు. డీలర్ల వద్ద స్టాక్ వివరాలు మొబైల్‌లోనే తెలుసుకునే విధంగా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు. దీంతో ఎరువుల కోసం క్యూలైన్లకు చెక్ పెడుతూ రైతులకు సమయానుకూల సేవలు అందిస్తున్నామని స్పష్టం చేశారు.
ఎరువుల పంపిణీలో అక్రమాలకు ఈ ఫర్టిలైజర్ యాప్ అడ్డుకట్ట వేసిందన్నారు. ఖరీఫ్ అవసరాల కోసం 6 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరిందని చెప్పారు.
మిగిలిన యూరియా సరఫరా కోసం కేంద్రంతో నిరంతరాయంగా సమన్వయం చేసుకుంటున్నామన్నారు. అందుకోసం ఢిల్లీలో ప్రత్యేక నోడల్ అధికారిని ప్రభుత్వం నియమించిందని పేర్కొన్నారు. నౌకాశ్రయాల నుంచి యూరియా వేగంగా తరలింపునకు ప్రత్యేక అధికారిని కూడా ఏర్పాటు చేశామన్నారు.
రైతుల ప్రయోజనాల కోసం ప్రతి దశను ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని మంత్రి తుమ్మల వివరించారు. రైతు సంక్షేమ కార్యక్రమాలపై రాజకీయాలు చేయవద్దంటూ ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల హితవు పలికారు. రైతులకు మెరుగైన సేవల కోసం సాంకేతిక వినియోగాన్ని విస్తరిస్తామన్నారు. ఈ మేరకు తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కార్యాలయం ప్రెస్‌నోట్ విడుదల చేసింది.

# మహిళా సాధికారతలో మరో కీలక మలుపు

- మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు
- సీఎం రేవంత్ సమక్షంలో నేడు అందజేత

హైదరాబాద్, జూన్ 8 సిరి న్యూస్::

మహిళా సాధికారత కోసం తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళా సంఘాలకు 553 ఆర్టీసీ బస్సులు కేటాయించనుంది. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ బస్సులను మహిళా సంఘాలకు సీఎం రేవంత్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు.
అందుకు సంబంధించిన ఏర్పాట్లపై సోమవారం సచివాలయంలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్‌తో పాటు ఆర్టీసీ ఉన్నతాధికారులతో సీఎస్ రామకృష్ణారావు సమీక్ష నిర్వహించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిట్టింగ్, తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, భద్రత తదితర అంశాలపై ఉన్నతాధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కీలక ఆదేశాలు జారీ చేశారు. దేశంలోనే మహిళా బస్సుల పథకం అతిపెద్ద స్థాయిలో అమలవుతున్న సంగతి తెలిసిందే.
తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాల్లో భాగంగా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. అందులో భాగంగా వడ్డీ లేని రుణాలు, స్త్రీనిధి, క్యాంటీన్లు, పెట్రోల్ బంకులతో మహిళలకు చేయూతను అందిస్తోంది. రాష్ట్ర మహిళా సాధికారత నమూనాను అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాలు కూడా ఆసక్తిని కనబరుస్తున్నాయి.
ఈ కార్యక్రమానికి వేలాదిగా మహిళలు హాజరుకానున్నారు. అందుకోసం ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఈ పథకాన్ని దేశంలోనే ఇంత పెద్ద ఎత్తున అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని సీఎస్ పేర్కొన్నారు.
మహిళల స్వావలంబన కోసం మహిళలకు వడ్డీ లేని రుణాలు, స్త్రీనిధి, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల తయారీ తదితర పథకాల ద్వారా మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున చేయూతనిస్తున్నదని అన్నారు.
మహిళల కోసం తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాల్లో అమలు చేసేందుకు ఆయా రాష్ట్రాల అధికారులు అధ్యయనం చేయడానికి ఇక్కడికి వస్తున్నారని సీఎస్ పేర్కొన్నారు.
ఈ సమావేశంలో సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, డీజీపీ సీవీ ఆనంద్, స్పెషల్ సీఎస్‌లు వికాస్‌రాజ్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, రవాణా కమిషనర్ ఇలంబర్తి, సీఈఓ దివ్య, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి, అశోక్‌రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక అల, ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.




# గురుకులాల్లో అడ్మిషన్ల నుంచి పూర్తి పారదర్శకత పాటించాలి

మొదటిపేజీ తరువాయి

గారు స్పష్టం చేశారు. జూన్ విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆర్ ఈఐఎస్) పరిధిలోని ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, జోనల్ అధికారులు, ప్రధాన కార్యాలయ సిబ్బందితో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సవి□క్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ గురుకులాలు నేడు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాలు సాధిస్తూ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయని అన్నారు. ఈ స్థాయికి తీసుకురావడంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అయితే సాధించిన విజయాలతో సంతృప్తి చెందకుండా మరింత మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల పెంపు, క్రమశిక్షణ, భద్రత వంటి అంశాలను అత్యంత ప్రాధాన్యంతో చూడాలని ఆదేశించారు. ఇటీవలి కాలంలో కొన్ని విద్యాసంస్థల్లో చోటుచేసుకున్న ఆహార సంబంధిత ఘటనలను ప్రస్తావించిన మంత్రి, గురుకులాల్లో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల కొనుగోలు నుంచి వంట ప్రక్రియ, నిల్వ, పంపిణీ వరకు ప్రతి దశలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. వంటశాలలు, స్టోర్‌రూమ్‌లు, డైనింగ్ హాల్స్‌ను నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీటి నాణ్యతను తరచూ పరీక్షించాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యం పట్ల సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. అకడమిక్ పరంగా ఈ విద్యా సంవత్సరాన్ని మరింత ఫలవంతంగా మార్చేందుకు ప్రతి పాఠశాల కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి సూచించారు. పీరియడ్ వారీగా పాఠ్యాంశాల బోధన, వారాంత సవి□క్షలు, నెలవారీ విద్యా ప్రగతి నివేదికలు తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ ప్రత్యేక శ్రద్ధ అవసరమైన వారికి అదనపు అకాడమిక్ సపోర్ట్ అందించాలని చెప్పారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, జేఈఈ, నీట్, క్లాట్, సీయ□ఈటీ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రవేశాల ప్రక్రియలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అర్హులైన ప్రతి విద్యార్థికి అవకాశం కల్పించాలని, అడ్మిషన్ల విషయంలో ఎక్కడా నిర్లక్ష్యం లేదా అవకతవకలకు అవకాశం ఇవ్వొద్దని హెచ్చరించారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పాఠశాలలు, హాస్టళ్లలో అవసరమైన మరమ్మత్తులను వెంటనే పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పైకప్పుల లీకేజీలు, విద్యుత్ వ్యవస్థ, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణ, హాస్టల్ గదులు, వంటశాలలు, మరుగుదొడ్ల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, అనుకూలమైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. □`రతి విద్యార్థిని తమ సొంత పిల్లలుగా భావించి చూసుకోవాలని మంత్రి సూచించారు. వారి విద్యా ప్రగతి మాత్రమే కాకుండా ఆరోగ్యం, మానసిక స్థితి, వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు. గురుకులాలు కేవలం పరీక్షల్లో మార్కులు సాధించే కేంద్రాలు కాకుండా, సమాజానికి బాధ్యతగల పౌరులను తయారు చేసే సంస్థలుగా నిలవాలని పేర్కొన్నారు.
పాధ్యాయులు, సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. సిబ్బంది సంక్షేమం, సేవా సంబంధిత అంశాలు, పరిపాలనా సమస్యలపై సంస్థ యాజమాన్యంతో ప్రత్యేకంగా చర్చించి సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హావి□ ఇచ్చారు. సిబ్బంది సంతృప్తి, విద్యార్థుల విజయానికి పరస్పర సంబంధం ఉందని, అందుకే ఉద్యోగుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణ గురుకులాలను దేశంలోనే అత్యుత్తమ రెసిడెన్షియల్ విద్యా వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి, టీజీఎస్‌డబ్ల్యూఆరఈఐఎస్ కార్యదర్శి (ఎఫఏసీ) కంభంపాటి శారద, డిప్యూటీ సెక్రటరీ డి. శ్రీనివాసులు, అసిస్టెంట్ సెక్రటరీ (అకౌంట్స్) చిన్న సాయిలు, ఓఎస్‌డీ వై.జే. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎస్ఐఆర్ ప్రక్రియ

హైదరాబాద్, జూన్ 8 సిరి న్యూస్::

ఓటర్ల జాబితా సవరణలో భాగంగా భారత ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ పక్రియను విజయవంతం చేసేందుకు ఫీల్డ్ స్థాయిలో విధులు నిర్వహించే బీఎలఓలు, బీఎలఓ సూపర్‌వైజర్లకు తగిన భద్రత, సహకారం అందించాలని, అలాగే సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడ పోలీస్ లు పెట్రోలింగ్ ను నిర్వహించాలని సంబంధిత పోలీసు అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. ఎసఐఆర్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన పేర్కొన్నారు. సందర్భంగా తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ సి. సుదర్శన్ రెడ్డి, ఐఏఎస్, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ఐఏఎస్, హైదరాబాద్ సౌత్ రేంజ్ అదనపు పోలీసు కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ ఐపీఎస్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎసఐఆర్) పక్రియ ఈనెల 25.06.2026 నుండి ప్రారంభం అవుతుందని, కావున బూత్ లెవల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని, తిరిగి వాటిని సేకరించాలని ఆయన సూచించారు. అలాగే ఎస్ ఐ ఆర్ పక్రియలో పాల్గొనే బీఎలఓలు, బీఎలఓ సూపర్‌వైజర్ల పేర్లను, ఫోన్ నెంబర్లను సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేయాలని ఎన్నికల అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా సమన్వయం చేసుకోవడానికి పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లను కూడా ఎన్నికల అధికారులు సేకరించుకోవాలని సూచించారు. ఎసఐఆర్ సర్వే పక్రియ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా పోలీసు అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించుకోవాలని డీఈఓలను ఆదేశించారు. ఈసందర్భంగా హైదరాబాద్ సౌత్ రేంజ్ అదనపు పోలీసు కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ, ఎసఐఆర్ విధుల్లో పాల్గొనే అన్ని బీఎలఓలు, ఇతర అధికారులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు, పూర్తి సహకారం అందిస్తామని హావి□ ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ / జిల్లా ఎన్నికల అధికారి (డీఈఓ), గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచఎంసీ) కమిషనర్, రంగారెడ్డి, మేడ్చల్`మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లు / డీఈఓలు, ఆయా జిల్లాల పోలీస్ కమిషనర్లు, డిప్యూటీ సీఈఓ (ఎఫఏసీ), నోడల్ అధికారులు, పీఎం`ఐటీ, ఇతర సంబంధిత అధికారులు కూడా పాల్గొన్నారు.

# తనిఖీలతో తగ్గిన ప్రమాదాలు

- అక్రమాలకు ఆస్కారం లేదు.. అంతా పారదర్శకమే
- నిర్దేశిత గడువులోపే ఫైళ్లు క్లియర్..
- కొత్త అనుమతుల జారీ..
- ప్రణాళిక ప్రకారం తనిఖీలతో భారీగా ఆదాయం
- పనికి గుర్తింపు.. మరో ఏడాది కాలం పొడగిం
- సీఈఐజీ కె.నందకుమార్



తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:

తెలంగాణ వ్యాప్తంగా వరుస తనిఖీలతో పరిశ్రమలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, బహుళ అంతస్తుల భవనాల్లో విద్యుత్ ప్రమాదాలు తగ్గాయి. అధికారుల క్షేత్ర స్థాయి పరిశీలన వల్ల కొత్తగా ఏర్పాటు చేసే సంస్థల్లో విద్యుత్ లైన్లు, సరఫ రా వ్యవస్థ, భద్రతా ప్రమాణాలు మెరుగుపడ్డాయి' అని చీఫ్ ఎలక్ట్రిక ల్ ఇన్‌స్పెక్టరేట్ ఆఫ్ తెలంగాణ కె.నందకుమార్ స్పష్టం చేశారు. సీఈఐజీగా బాధ్యతలు స్వీకరించి, ఆగస్టుతో ఏడాది కాలం పూర్తి కాబోతోంది. ఆయన పనితీరుకు గుర్తింపుగా ప్రభుత్వం ఆయన పదవికాలన్నీ మరో ఏడాది పాటు పొడగించింది. ఈ సందర్భంగా పలు అంశా లను ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా సిఈఐజి నందకుమార్ మాట్లాడుతు.. గతంలో ఎన్నడూ లేని విధంగా తనిఖీలు, కొత్త కనెక్షన్లకు అనుమతుల ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరిందన్నారు,కేవలం ఒక్క హెటీ కనెక్షన్ల ద్వారానే రూ.16 కోట్లు, సినిమా హాల్స్ ద్వారా రూ.7 కోట్ల ఆదాయం సమకూరిందని అయన తెలిపారు.ఇక పీరియాడికల్ ఇన్సుపెక్షన్ల ద్వారా మరో రూ.3 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు . సీఈఐజీ విభాగంలో పని చేస్తున్న ఉద్యోగుల వేతనాలు ,కార్యాలయ నిర్వహణ ఖర్చులకు ఏటా రూ. తొమ్మిది కోట్లు ఖర్చు అవుతుంది. ఈ విభాగానికి చేస్తున్న ఖర్చు తో పోలిస్తే.. ప్రభుత్వానికి లభిస్తున్న ఆదాయమే అధికమన్నారు.

**పారదర్శకతను పెంచాం..**

సీఈఐజీ విభాగంలో పారదర్శకతకు పెద్దపీట వేశామని 89 మంది ఉద్యోగులతో ఒక వాట్సాప్ గ్రూఫ్ క్రియేట్ చేసి ప్రతి రోజూ ఉదయం 8 గంట లకు అంతా కలిసి రోజూవారీ యాక్షన్ ప్లాన్ రూపొందించుకుంటున్నామన్నారు .ఎవరు? ఏ కంపెనీలో తనిఖీలకు వెళ్లారు? గుర్తించిన లోపా లు? వంటి అంశాలను రిజిస్ట్రర్‌లో రికార్డు చేయిస్తున్నామన్నారు . పనితీరులో పారదర్శకతకు, జవాబు దారి తనానికి పెద్దపీట వేశామని,వారంలో నాలుగు రోజుల్లో జిల్లాల్లో పర్యటించి, ఆయా ప్రాంతా ల్లోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు . తోటి ఉద్యోగుల పనితీరులోనూ మార్పు తీసుకొచ్చామని . అవినీతి, అక్రమాలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్ధేశిత గడువులోగా ఫైళ్లు క్లీయర్ చేయిస్తున్నామన్నారు.దరఖాస్తు సహా విద్యుత్ లైన్లలో ఏదైనా షార్ట్‌పాల్ ఉంటే..ముందే గమనించి, వాటిని సరిచేయిస్తున్నామన్నారు,వినియోగదారుల కోసం ఫోన్ నంబర్ః 040-23450367ను పునరుద్ధరించామన్నారు.

**ప్రమాణాలు పెంచి..**
**ప్రమాదాలు నివారిస్తున్నాం..**

హెచ్‌టీ కనెక్షన్ల కోసం అనుమతులు కోరుతూ ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను నిషితంగా పరిశీలిస్తున్నామని వినియోగదారుడు ఎంపిక చేసుకున్న లోడుకు తగ్గ ప్రమాణాల మేరకు లైన్లు, కేబుళ్లు, ఏబీ స్విచ్ బోర్డులు, ఎర్తింగ్ సిస్టం, ప్యానల్ బోర్డులు, ఫ్యూజ్ బాక్సులు, డీటీ ఆర్, బ్రేకర్, కండక్టర్ ఉన్నట్లు నిర్ధారించుకున్న తర్వాతే అనుమతులు జారీ చేస్తున్నామన్నారు.క్షేత్రస్థాయి తనిఖీల్లో గుర్తించిన లోపాలను సరి చేసు కోవాల్సిందిగా సూచిస్తున్నాం. ఆ మేరకు మార్పులు, చేర్పులు చేసిన త ర్వాతే..అను మతులు జారీ చేస్తున్నామని నందకుమార్ తెలిపారు . త ద్వారా ఆయా పారిశ్రామిక, వ్యాపార, వాణిజ్య సంస్థల్లో విద్యుత్ ప్రమాణాలను పెంచి, ప్రమాదాలను నియంత్రించేందుకు కృషి చేస్తున్నామన్నారు.తమ పనితీరును కర్ణాటక విద్యుత్ ఉన్నతస్థాయి కమిటీ సైతం అభినందించిందన్నారు.

**అభ్యర్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండిః**

బీటెక్, పాలిటెక్నిక్, ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులకు ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డులో (సూపర్ వైజర్, వైర్‌మెన్) పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తుందని . వివిధ పరిశ్రమల్లో చేరేందుకు అవ కాశం కల్పిస్తుందని కొత్త కాంట్రాక్టర్లును ప్రోత్సహించేందుకు ఆన్‌లైన్ వేదికగా లైసెన్సులు జారీ చేయిస్తున్నామన్నారు .

**ప్రమాదాల నియంత్రణ కోసం పలు సూచనలు**

వేసవిలో విద్యుత్ వినియోగం అనుహ్యంగా పెరిగిందని . ఆ మేరకు కేబుళ్ల సామర్థ్యం పెంచకపోవడంతో లోడు పెరిగి లూజు కాంటాక్ట్‌లు, జాయింట్ల వద్ద షార్ట్‌సర్క్యూట్‌లు తలెత్తుత్తున్నాయి. ఇళ్లలో విధిగా ఎంసీబీ, ఎసీసీబీ, ఆర్‌సీసీబీలు వాడటం వల్ల ఏదైనా ఫాల్ట్ వస్తే వెంటనే ట్రిప్పై సరఫరా నిలిచిపోతుందని అయన పేర్కొన్నారు . విద్యుత్ పరికరాలను ఎర్తింగ్ చేయడం ద్వారా షాక్ తగలకుండ నియంత్రిస్తుందన్నారు . ప్రస్తుతం వంటకు ఎలక్ట్రిక్ స్టవ్‌ల వాడకం పెరిగిందని . స్విచ్‌లు, సాకేట్‌లను ఆ మేరకు మార్చుకోవాలన్నారు .అపార్ట్‌మెంట్స్‌లోని ప్యానల్, పంపు గదుల్లో స్మోక్‌డిటెక్టర్లు, ఫైర్ టిటెక్టర్లు విధిగా వాడాలని . ఇండస్ట్రీస్‌లో కేపాసిటర్‌లను తప్పని సరిగా వినియోగించాలని ,ఆటోమేటిక్ కేపాసిటర్ మరింత సురక్షితమన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు, బ్రేకర్లు ఉన్న ప్రదేశాల్లో అగ్నిమాపక యంత్రాలు ఉండాలన్నారు.అండర్‌గ్రౌండ్ కేబుల్స్‌లో పాయింట్ టు జంక్షన్ వరకు ఎలాంటి జాయింట్స్ ఉండొద్దు. ఏసీలు, గ్రీజర్లు, ఇతర పరికరాలు వాడుకలో లేనప్పుడు స్విచ్ ఆఫ్ చేయాలని ఆయన తెలిపారు.

# పేద ప్రజల ఆరోగ్య రక్ష. మెరుగైన వైద్య చికిత్సకై ఎల్వోసీ పత్రాల అందజేత...

- బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి
- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి సిరి న్యూస్ జూన్ 8**

పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ ద్వారా కుత్బుల్లాపూర్ డివిజన్ చెరుకుపల్లి కాలనీకి చెందిన వి.వి.రమణా రెడ్డి తండ్రి వి.రామకృష్ణ రెడ్డికి రూ. 2,20,000/- (రెండు లక్షల ఇరవై వేల రూపాయలు) మంజూరు కాగా చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ డివిజన్ కు చెందిన నాయకులు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పత్రాలను లబ్ధిదార కుటుంబసభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజక వర్గంలో ప్రతీ పేదవారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రజా సేవకై పనిచేసే మన కుత్బుల్లాపూర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే అని పేర్కొన్నారు అర్హులైన ప్రతీ పేదవారు మెరుగైన వైద్యం కోసం ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవా లన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, ఎండి.నజీరుద్దీన్, ఆంజనేయులు, కొత్త నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



- ఈఎస్ఐ సూపరింటెండెంట్‌ను కలిసిన యూనియన్ నాయకులు

**రామచంద్రాపురం, జూన్ 8 (సిరి న్యూస్):**

సీఐటీయూ నాయకుడు, హాస్పిటల్ కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల యూనియన్ గౌరవ అధ్యక్షుడు నాయిని నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు రామచంద్రాపురం ఈఎస్ఐ ఆస్పత్రి నూతన సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ, హాస్పిటల్‌లో గత అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.ముఖ్యంగా ఈఎస్ఐ, పీఎఫ్, కనీస వేతనాల అమలు, ఇతర కార్మిక హక్కులకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులతో చర్చించి పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్క రించేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని సూపరింటెండెంట్ హామీ ఇచ్చినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి సురేష్, నాయకులు లోకనాథ్, సంతోష్, యాదయ్య, సోనీ, పోచమ్మతో పాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటా

- జీఎంఆర్
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి దంపతులకు ఘన సన్మానం

**రామచంద్రాపురం, జూన్ 8 (సిరి న్యూస్):**



పటాన్చెరు నియోజకవర్గంలోని విశ్రాంతి ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రామచంద్రాపురం శాఖ ఆధ్వర్యంలో సోమవారం మయూరి నగర్ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జీఎంఆర్ దంపతులను ఘనంగా సన్మానిం చారు.ఇటీవల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విహార యాత్రలకు ఆర్థిక సహకారం అందించినందుకు సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, విశ్రాంతి ఉద్యోగులతో తనకు గత 26 ఏళ్లుగా ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. సమాజ అభివృద్ధికి, నియోజకవర్గ పురోగతికి వారి అనుభవం, సలహాలు ఎంతో ఉపయోగప డుతున్నాయని పేర్కొన్నారు. పెన్షనర్ల సంక్షేమం కోసం అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు, సంఘం కార్యకలాపాల నిర్వహణకు అవస రమైన మౌలిక వసతుల కల్పనలో కూడా సహకరిస్తున్నామని తెలిపారు.తాను ప్రజా ప్రతినిధిగా ఉన్నా లేకున్నా విశ్రాంతి ఉద్యోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్, సంఘం అధ్యక్షుడు రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాములు, నాగభూషణం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# నక్సల్స్ ముక్త్ భారత్...నూతన జాతీయ సవాళ్లు

భారతదేశ అంతర్గత భద్రతకు దశాబ్దాలుగా అతిపెద్ద సవాలుగా నిలిచిన నక్సలిజం (వామపక్ష తీవ్రవాదం) ప్రస్తుతం తన ఉనికి కోసం చివరి పోరాటం చేస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి వ్యూహాలు, గిరిజన ప్రాంతాల్లో పెరిగిన అభివృద్ధి, భద్రతా దళాల నిరంతర ఆపరేషన్ల వల్ల నక్సలైట్ల ప్రాభవం గణనీయంగా తగ్గింది. "నక్సల్స్ ముక్త్ భారత్" (నక్సలిజం లేని భారతదేశం) సాధన మరికొద్ది అడుగుల దూరంలోనే ఉందన్న ఆశాభావం వ్యక్తమ వుతున్న వేళ, క్షేత్రస్థాయిలో మారుతున్న నక్సల్స్ వ్యూహాలు భద్రతా విభాగానికి కొత్త సవాళ్లను విసురుతున్నాయి. తీవ్రవాదం పూర్తిగా సమూలంగా తుడిచిపె ట్టుకుపోవాలంటే కేవలం తుపాకీ గుళ్లే సరిపోవని, సరికొత్త సామాజిక-ఆర్థిక వ్యూహాలు అవసరమని ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఒకప్పుడు పశుప తినాథ్ (నేపాల్) నుండి తిరుపతి (ఆంధ్ర ప్రదేశ్) వరకు 'రెడ్ కారిడార్' విస్తరించి ఉందన్న విశ్లేషణలు ఉండేవి. కానీ నేడు ఆ పరిస్థితి పూర్తిగా మారింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దుల్లో గ్రేహౌండ్స్, సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్ల వల్ల నక్సల్స్ నెట్‌వర్క్ దెబ్బతింది.

### నాయకత్వ లేమి...

అగ్రశ్రేణి నాయకులు వృద్ధాప్యం భారిన పడటం, కొందరు ఎన్‌కౌంటర్లలో మరణించడం, మరికొందరు లొంగిపో వడంతో మావోయిస్టు కేడర్‌లో సమర్థవం తమైన నాయకత్వ కొరత స్పష్టంగా కనిపిస్తోంది. తెలంగాణ, ఏపీలలో దాదాపు ఉనికి కోల్పోయిన నక్సలైట్లు, ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్, అబుజ్‌మర్ అడవులకే పరిమితమయ్యారు. ఆపరేషన్ ప్రహార్, కగర్కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నక్సలైట్ల ఏరివేతకు జాతీయ స్థాయిలో పటిష్టమైన వ్యూహాలు అమలువు తున్నాయి. 'ఆపరేషన్ ప్రహార్', 'ఆపరేషన్ కగర్' వంటి ప్రత్యేక కార్యాచరణల ద్వారా కోబ్రా, డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ దళాలు నక్సల్స్ కోటలను బద్దలు కొడుతున్నాయి. అంతేగాకుండా నక్సలైట్లకు అందుతున్న అక్రమ నిధులు, హవాలా నెట్‌వర్క్, లేవీ వసూళ్లను అడ్డుకోవడానికి నేషనల్ ఇన్వెస్టి గేషన్ ఏజెన్సీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగాయి. అంతర్రాష్ట్ర సరిహద్దుల గుండా నక్సలైట్లు ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి పారిపోకుండా ఉమ్మడి కమాండ్ సెంటర్ల ద్వారా ఇంటెలిజెన్స్ సమాచారాన్ని నిరంతరం పంచుకుంటున్నారు.

### భద్రతా దళాలకు పెద్ద సవాల్...

సాంప్రదాయ పోరాట పద్ధతులను పక్కనబెట్టి, మావోయిస్టులు ప్రస్తుతం సరికొత్త పంథాను ఎంచుకోవడం భద్రతా దళాలకు పెద్ద సవాలుగా మారింది. భద్రతా బలగాల కదలికలను కనిపెట్టేందుకు నక్సలైట్లు డ్రోన్లను ఉపయోగిస్తుండటం, అత్యాధునిక ఐఈడీలను అమర్చడం పెను ప్రమాదకరంగా మారిందని చెప్పొచ్చు. అడవుల్లో పోరాటం తగ్గినప్పటికీ, నగరాల్లోని విద్యావంతులను, నిరుద్యోగ యువతను ఆకర్షించేందుకు సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు, సైద్ధాంతిక యుద్ధాన్ని (ఇంటెలెక్చువల్ వార్‌ఫేర్) తీవ్రం చేశారనే ప్రచారం సాగుతోంది. మారుమూల ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల కాంట్రాక్టర్ల నుండి, గంజాయి సాగు బ్యాచ్‌ల నుండి అక్రమ వసూళ్లకు (లేవీ) పాల్పడుతూ తమ ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.




### తుపాకీతోనే కాదు.. అభివృద్ధితోనే శాశ్వత పరిష్కారం...

నక్సలిజాన్ని కేవలం ఒక లా అండ్ ఆర్డర్ (శాంతిభద్రతల) సమస్యగా మాత్రమే చూడటం గతంలో జరిగిన అతిపెద్ద పొరపాటు. గిరిజనుల హృదయాలను గెలు చుకున్నప్పుడే ఈ సమస్యకు శాశ్వత ముగింపు దక్కుతుంది. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం, మొబైల్ టవర్ల ఏర్పాటు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బలోపేతం ద్వారా ప్రభుత్వాలు ప్రజల్లో నమ్మకాన్ని నింపాలి. గిరిజనుల భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తు న్నారనే నక్సలైట్ల ప్రచారాన్ని తిప్పికొట్టాలి. అటవీ హక్కుల చట్టాన్ని పక్కాగా అమలు చేసి గిరిజనులకు భరోసా ఇవ్వాలి. లొంగిపోయిన నక్సలైట్లకు ఉపాధి, విద్య, సామాజిక భద్రత కల్పించే పునరావాస విధానాలు మరింత ఆకర్షణీయంగా ఉండాలి. "నక్సల్స్ ముక్త్ భారత్" సాధన అనేది కేవలం నక్సలైట్ల రహిత దేశం మాత్రమే కాదు. అది గిరిజన ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి నిదర్శనం కావాలి. భద్రతా దళాల వ్యూహాత్మక ఆపరేషన్లతో పాటు, ప్రజాస్వామ్య ఫలాలు మారుమూల గిరిజన గూడేనికి చేరినప్పుడే వామపక్ష తీవ్ర వాదానికి శాశ్వత సమాధి లభిస్తుంది. తుపాకీ పట్టిన చేతులు కలం పట్టేలా, అభివృద్ధిలో భాగస్వాములయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత సమన్వయంతో అడుగులు వేయాలి.


......ఎ.సి.ఎస్.రావు

# ప్రజా సమస్యల సాధన కోసం వార్డు సభలు..

- మౌలిక వసతుల కల్పన కోసం ఫిర్యాదులు..
- రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్త

**రామాయంపేట, జూన్ 8 (సిరి న్యూస్)**

ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం వార్డు సభలను నిర్వహిస్తున్నామని రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా తెలిపారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డు కోమటిపల్లి, అలాగే 8వ, 9వ వార్డులకు సంబంధించిన వార్డు సభలు సోమవారం నిర్వహించారు. ఈ సమావేశాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, కమిషనర్ ఎ. రవీందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కోమటిపల్లిలో జరిగిన వార్డు సభలో గ్రామస్తులు జాతీయ రహదారిపై బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై తరచూ రోడ్డు



ప్రమాదాలు జరుగుతూ పలువురు ప్రాణాలు కోల్పోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యుత్, తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద 8వ, 9వ వార్డులకు సంబంధించిన వార్డు సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు విద్యుత్ సరఫరా, తాగునీటి సమస్యలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు వంటి అంశాలపై తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ లావణ్య నాగరాజు గుప్తా మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో పట్టణ అభివృద్ధికి నిధులు మంజూర య్యాయని పేర్కొన్నారు. ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా స్వచ్ఛ మున్సిపాలిటీ లక్ష్యానికి సహకరించాలని కోరారు.వర్షాకాలంలో వర్షపు నీటిని వృథా చేయకుండా ఇంకుడు గుంతల ద్వారా భూగర్భ జలాలను పెంపొందిం చేందుకు కృషి చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజిని కుమారి,మున్సిపల్ కమిషనర్ రవీందర్, మేనేజర్ రఘువరన్, బాలకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు దేవుని రంజిత్, పుట్టి సందీప్, 8వ వార్డుబిజెపి కౌన్సిలర్ జంగంపల్లి శంకర్ గౌడ్,గజవాడ నాగరాజు గుప్తా, గుగ్లోతు రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చింతల యాదగిరి, జిల్లా కార్యదర్శి పోచమ్మల గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాకి స్వామి, చింతల స్వామి, మోబిన్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంట పుట్టిస్తున్న గ్యాస్ ధరలు

- రోడ్డెక్కిన ప్రజలు హోరెత్తిన నిరసనలు
- గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి
- ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా

**అమీన్ పూర్ జూన్ 8 సిరి న్యూస్**

అమీన్ పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని బీరంగూడ ప్రధాన రహదారిపై ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం పెద్ద ఎత్తున మహిళలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. వినూత్న నిరసన కాళీ గ్యాస్ సిలిండర్లు రోడ్డుపై పెట్టి తమ నిరసనను తెలియజేశారు.ప్రభుత్వాలపై విమర్శలు అంతర్జా తీయంగా ముడి చమురు ధరలు తగ్గుతున్నప్పటికీ, ఇక్కడ మాత్రం పన్నుల పేరుతో గ్యాస్ ధరలను పెంచి సామాన్యుల పై తీవ్ర ప్రభావం పడుతుందని, ప్రభుత్వాల తీరుపై మహిళలు ధ్వజమెత్తారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని లలిత మాట్లాడుతూ మంట పుట్టిస్తున్న వంట గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. సామాన్యుడిపై మోయలేని భారం పెంచి, గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి గ్యాస్ ధరలను తగ్గించా ల్సిందని,భీమా వ్యక్తం చేశారు.వంటింట్లో గ్యాస్ వాడాలంటేనే భయపడుతున్న మహిళలు అని ఆమె తెలిపారు. ఒకవైపు ఉపాధి అవకాశాలు తగ్గి ఇబ్బందులు పడుతుంటే మరోవైపు గ్యాస్ సిలిండర్ ధరను పెంచడం



దారుణమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, లావణ్య, లక్ష్మీ, మాధురి, విమల, సాయి లీల తదితరులు పాల్గొన్నారు.

# రీజినల్ రింగ్ రోడ్ భూ నిర్వాసితులకు ఆందోళన చెందొద్దు

- మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తుంది
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**నర్సాపూర్ జూన్ 08 , (సిరి న్యూస్):**

వ్యవసాయం చేసుకుంటూ సంవత్సరానికి రెండు పంటలు అందించి భూమిని రీజినల్ రింగ్ రోడ్ ద్వారా భూములు కోల్పోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు భూ నిర్వాసితులు కలిసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సోమవారం నర్సాపూర్ ఆర్డిఓపి వినతి



పత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలో రీజనల్ రింగ్ రోడ్(RRR )భూములు కోల్పోతున్న రైతులు అధైర్య పడవద్దని జిల్లా కలెక్టర్,ఆర్డిఓ తో చర్చించి భూములు కోల్పోతున్న ప్రతి ఒక్క రైతుకు న్యాయం జరిగే విధంగా మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని, రైతులకు నష్టం ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటాదని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని,హమాలీల కొరత వల్ల మాత్రమే ధాన్యం కొనుగోలు ఆలస్యం జరిగింది. ప్రభుత్వం రైతుల పక్షాన ఉంది.ఆందోళన అవసరం లేదు.ప్రతి గింజా వరకు కొనుగోలు చేస్తుంది అకాల వర్షాలకు తడిసిన వడ్లను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది అన్నారు. ప్రతిపక్ష నాయకులు రైతులకు క్షేత్ర స్థాయిలో భరోసా కల్పించాలి కానీ రైతులను రెచ్చగొట్టి అయోమయానికి గురి చేస్తున్నారు అని అన్నారుఈ కార్యక్రమంలో నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్,నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, హత్నూర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, రషీద్, అజ్మాత్, మోహన్ దాస్ గౌడ్,సర్పంచులు,నాయకుల కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొనారు.

# వెంకటాపూర్ ఆర్ గ్రామంలో ఘనంగా బీరప్ప జాతర.

**సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి తో పాటు అమ్మవారికి బోనాలు సమర్పించిన మహిళలు.**



**రామాయంపేట, జూన్ 8 (సిరి న్యూస్)**

మ్రుగశిర కార్తె తొలి రోజు వెంకటాపూర్ (ఆర్) గ్రామం లో కురుమ సంఘం ఆధ్వర్యంలో భీరప్ప జాతర ఘనంగా జరిగింది.జాతర లో భోనం ఎత్తుకున్న గ్రామ సర్పంచ యెంకుగారి ఉమ సంజీవరెడ్డితో పాటు గ్రామ మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనురాద నరేశ్, ఐదవవార్డు సభ్యురాలు నాగరాణి, ఒకటవ వార్డు సభ్యురాలు రేవతి,కురమ సంఘం సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# విద్యార్థులను చేర్చండి

**బడిబాట కార్యక్రమంలో భాగంగా...**



**పాపన్నపేట్ జూన్ 8 (సిరి న్యూస్) :**

ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు నాగ్సాన్ పల్లి గ్రామంలో నాలుగు సంవత్సరాలు నిండిన పిల్లల వివరాలు యూకేజీ కొరకు అదేవిధంగా ఒకటి నుండి ఐదు తరగతుల వరకు ప్రవేశాల కొరకై ఎన్ రోల్ మెంట్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం నుండి పాఠశాలలోయూకేజీ నుండి 5వ తరగతి వరకు తరగతులు ఇంగ్లీష్ మీడియం లో నిర్వహిస్తామని, ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం, రాగి జావా, ఉచిత పాఠ్య పుస్తకాలు అందిస్తామని ప్రధానోపాధ్యాయులు కిషన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధారాణి, రాజు, శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# కొంపల్లిలోని చెర్రీ కిడ్స్ ప్లై స్కూల్ ని ప్రారంభించిన ఎం.పి.ఈటెల రాజేందర్.



**కొంపల్లి.జూన్.08(సిరి న్యూస్).**

కొంపల్లిలోని సరితా రావు ఏర్పాటు చేసిన చెర్రీ కిడ్స్ పై స్కూల్ 2వ బ్రాంచ్ ని సోమవారం నాడు మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మరియు మేడ్చల్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు డా:మల్లారెడ్డి.ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి.కొంపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షులు సతీష్ సాగర్ పలువురు సీనియర్ నాయకులు పాల్గొని డైరెక్టర్ సరితరావ్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంబించారు.అనంతరం వారు మాట్లాడుతూ సరితారావ్ చిన్న పిల్లలను దృష్టిలో పెట్టుకొని చాల ఓపికతో అనుభవంతో కూడిన టీచర్లచే గత కొన్ని సంవత్సరాలుగా విద్యను అందిస్తూ చిన్నారుల తల్లిదండ్రులకు బాసటగా వారి చిన్నారులను చూసుకుంటూ ఉంటున్నారని ఆనందం వ్యక్తం చేస్తూ సంస్థ యాజమాన్యాన్నికి అభి నందనలు తెలిపారు.విచ్చేసిన అతిధిలకు గౌరవపదంగా శాలువాతో సత్కరించి సరితా రావ్ ధన్యవాదాలు తెలిపారు.ఈ ప్రారంభోత్సవంలో స్థానిక సీనియర్ అన్ని పార్టీల నాయకులు అభిమానులు.తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.బహిరంగ సభకు కదిలిన కొంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**కొంపల్లి.జూన్.08(సిరి న్యూస్).**

సోమవారం నాడు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంతో పాటు బాచుపల్లిలోని నూతన ఫైఓవర్ ప్రారంభం మరియు పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి విచ్చేస్తూ మియాపూర్ లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగను విజయవంతం చేయడానికి కొంపల్లి డివిజన్ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బయల్దేరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి ప్రశాంత్ గౌడ్,జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మరియు సీనియర్ నాయకులు జయభేరి గోపాల్ రెడ్డి,షేక్ ఇబ్రహీం,ఆంజనేయులు ముదిరాజ్,శ్రీనివాస్ గౌడ్,బండారి శ్రీకాంత్ గౌడ్ మరియు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు

- జోగిపేట ఉపాధ్యాయుల బడిబాట
- నాలుగు గ్రామాల్లో విస్తృత అవగాహన
- 6వ తరగతి నుంచి 10 వరకు విద్యార్థుల నమోదు పెంపుపై దృష్టి

**జోగిపేట,జూన్ 08, సిరిన్యూస్:**

ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట – 2026 కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాల




జోగిపేట ప్రధానోపాధ్యాయులు ఎన్.నరేష్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు పట్టణానికి అనుసంధానంగా ఉన్న మన్‌సానిపల్లి, రోళ్ళపహాడ్, చింతకుంట గ్రామాలతో పాటు జోగిపేట పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ, మల్లన్న కాలనీ వార్డుల్లో సోమవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలు, నాణ్యమైన విద్యా అవకాశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థుల నమోదు పెంపుపై దృష్టి సారించి గ్రామాల సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, విద్యాభిమానులు, తల్లిదండ్రులతో సమావేశమై ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, మధ్యాహ్న భోజన పథకం, వారానికి మూడు కోడిగుడ్లు, రెండు జతల యూనిఫారాలు, పరిశుభ్రమైన తాగునీరు, డిజిటల్ బోధన, క్రీడా మరియు సహపాఠ్య కార్యక్రమాలు వంటి అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. నరేష్ కుమార్, ఉపాధ్యాయులు ఎ. మాణయ్య, మంజ్యా నాయక్, జి. అనిల్ కుమార్, ఎస్. నరోత్తం కుమార్, బి. రవికుమార్, శ్రీమతి సరిత, శ్రీమతి మౌనిక పాల్గొని గ్రామాలు, కాలనీల్లో ప్రచారం నిర్వహించారు.

# మినీ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తాం

- ఎంపీ రఘునందన్ రావు
- తెల్లాపూర్‌లో ఘనంగా వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు

**రామచంద్రపురం, జూన్ 8 (సిరి న్యూస్):**

తెల్లాపూర్ గ్రామంలో మినీ స్పోర్ట్స్ స్టేడియం ఏర్పాటుకు తన వంతు సహకారం అందించి కృషి చేస్తానని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. మల్లేపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు.రెండు రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో ఉర్జిత్ విల్లాస్ జట్టు మొదటి బహుమతిని, తెల్లాపూర్ జట్టు రెండో బహుమతిని సాధించాయి. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ యువత క్రీడల్లో మరింత రాణించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ప్రోత్సాహం అందించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానికులు చేసిన మినీ స్పోర్ట్స్ స్టేడియం విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందిస్తూ దాని సాధనకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టెనా అధ్యక్షుడు రమణ, శ్రీపాల్ రెడ్డి, రాము గౌడ్, రాజీ రెడ్డి, పండు, ప్రవీణ్, శ్రీనివాస్, రఘురాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అనుజ్ తదితరులు పాల్గొన్నారు.టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన శివ యాదవ్,



సాయి యాదవ్, వికాస్ రెడ్డి, అభి రెడ్డి, మనోజ్ రెడ్డి, యశ్వంత్ యాదవ్‌లను ఎంపీ అభినందించారు. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు మరింతగా నిర్వహించాలని సూచించారు.

# గీతంలో డాట్ నెట్ డెవలపర్లకు ఉద్యోగావకాశాలు

- జూన్ 13, 14 తేదీల్లో ప్రత్యక్ష ఇంటర్వ్యూలు

**రామచంద్రపురం (పటాన్చెరు), జూన్ 8 (సిరి న్యూస్):**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని అధునాతన సాంకేతిక పరిష్కారాల కేంద్రం (సీఏటీఎస్) అనుభవజ్ఞులైన డాట్ నెట్ డెవలపర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించే ప్రత్యక్ష ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.పటిష్టమైన సాఫ్ట్‌వేర్ పరిష్కారాల రూపకల్పన, అభివృద్ధి, అమలులో 3 నుంచి 20 సంవత్సరాల అనుభవం కలిగిన నిపుణుల కోసం ఈ నియామక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపింది. అభ్యర్థులకు ఏఎస్‌పీ డాట్ నెట్, ఎంవీసీ, డాట్ నెట్ కోర్, వెబ్ ఏపీఐ, ఎస్క్యూఎల్ సర్వర్ డేటాబేస్ సాంకేతికతలలో బలమైన సాంకేతిక నైపుణ్యం ఉండాలని స్పష్టం చేసింది.కంప్యూటర్ సైన్స్, సమాచార సాంకేతికత లేదా సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. విద్యా సాంకేతికత (ఎడ్‌టెక్) లేదా ఆరోగ్య సంరక్షణ సమాచార సాంకేతిక వ్యవస్థల్లో అనుభవం ఉన్న వారికి అదనపు ప్రాధాన్యం కల్పిస్తామని వెల్లడించింది.అభ్యర్థుల అనుభవం, నైపుణ్యాలు, బాధ్యతలకు అనుగుణంగా వార్షిక వేతన ప్యాకేజీ రూ.3.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు లేదా అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. అసాధారణ ప్రతిభ కనబరిచే అభ్యర్థులకు ప్రత్యేకంగా ఆకర్షణీయమైన వేతన ప్యాకేజీలు అందిస్తామని పేర్కొంది.ఆసక్తి గల అభ్యర్థులు నోటిఫికేషన్‌లో పొందుపరిచిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా లేదా గీతం అధికారిక వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని వివరించింది.అత్యున్నత నైపుణ్యాలు కలిగిన సాంకేతిక నిపుణులను సంస్థలోకి ఆహ్వానించి, సీఏటీఎస్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ నియామక కార్యక్రమాన్ని చేపట్టినట్లు గీతం యాజమాన్యం వెల్లడించింది.

# జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్‌ను కొనసాగించాలి.

- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు నెమలికొండ వేణుమాధవ్ వినతిపత్రం.

**సదాశివపేట. జూన్ 8. (సిరి న్యూస్)**

ముంబై–హైదరాబాద్ హైస్పీడ్ రైల్ ప్రాజెక్టులో పాత డిపిఆర్ లో ప్రతిపాదించిన జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్‌ను కొనసాగించాలని సామాజిక కార్యకర్త నెమలికొండ వేణుమాధవ్ కోరారు. ఈ మేరకు సోమవారం సదాశివపేటలోని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ ఈ అంశం పై తన వంతు గొంతుక వినిపిస్తానని, హై స్పీడ్ రైల్ జిల్లా ప్రజల హక్కు అని ప్రభాకర్ పేర్కొన్నారని తెలిపారు. పిఎంఓ కార్యాలయానికి మెయిల్ ద్వారా విషయం తెలియజేస్తానని చెప్పారన్నారు.జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్ కేవలం జహీరాబాద్ ప్రాంతానికే కాకుండా మొత్తం సంగారెడ్డి జిల్లా సమగ్ర అభివృద్ధికి కీలకమని తెలిపారు. ముఖ్యంగా జహీరాబాద్, సదాశివపేట, సంగారెడ్డి, పటాన్‌చెరు, అమీన్‌పూర్, ఇస్నాపూర్, నారాయణఖేడ్ ప్రాంతాల పారిశ్రామిక, వాణిజ్య మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ఈ స్టేషన్ ఎంతో దోహ ద ప డుతుంద ని పేర్కొన్నారు.జహీరాబాద్‌లోని నిమ్జ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ వంటి ప్రతిష్టాత్మక పారిశ్రామిక ప్రాజెక్టులకు హైస్పీడ్ రైల్ స్టేషన్ ద్వారా మరింత పెట్టుబడులు ఆకర్షితమవుతాయని, యువతకు వేలాది ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉందని అన్నారు. జహీరాబాద్, సదాశివపేట, సంగారెడ్డి ఎకనామిక్ కారిడార్ అభివృద్ధి చెందడంతో జిల్లా ఆర్థిక ప్రగతి మరింత వేగవంతమవుతుందని వివరించారు.హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయ వృద్ధి కేంద్రంగా సంగారెడ్డి జిల్లా ఎదగడానికి ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని, రైతులకు, వ్యాపారులకు, పారిశ్రామిక వేత్తలకు కూడా ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ



మరియు నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి, పాత డిపిఆర్ లో ప్రతిపాదించిన జహీరాబాద్ హైస్పీడ్ రైల్ స్టేషన్‌ను కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌ను వేణుమాధవ్ కోరారు.ఈ కార్యక్రమంలో మల్లేశం, ప్రభాకర్ రెడ్డి, రాము బెస్త, నర్సింహా ముదిరాజ్ ఇతరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట కార్యాలయం వద్ద గోడ పత్రికను విడుదల.

- ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**.మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి సిరి న్యూస్ జూన్ 8**



.పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలను తగ్గించాలని కోరుతూ సిపిఐ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జూన్ 10 మేడ్చల్ జిల్లా కలెక్టరేట్.కార్యాలయంలోఅన్ని కార్మికుల సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఈ ధర్నాలో మేధావులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాట్లాడారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే ఏసురత్నములు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చినంక పెట్రోల్ డీజిల్ ధరలు అమాంతం పెరిగిపోయి నిత్యవసర వస్తువుల ధరలు రెండు రెట్లు ఎక్కువ పెరగడం వల్ల ప్రజలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని, ధరలు పెరుగుతున్నాయి కానీ వారి ఆర్థిక పరిస్థితులు మాత్రం మారడం లేదని పేర్కొన్నారు . మోడీ మిత్రులైన ఆదాని, అంబానీలఆర్థిక పరిస్థితులు వేల కోట్లు పెరిగాయని, నిత్యం మోడీ ఇతర దేశాలకు వెళ్లి ఆదాని కీ అనేక కాంట్రాక్టులు ఇప్పించి లక్షల కోట్లాది రూపాయలను సంపాదించి పెడుతున్నాడని, మోడీకి ఓటు వేసినటువంటి పేద ప్రజల సంపాదన పెరుగుదలకు దేశంలో రోజురోజుకు పేదరికం పెరిగిపోతుందని, ఇప్పటికైనా వస్తువుల ధరలు తగ్గించి పేద ప్రజల ఆర్థిక స్థితిలను పెంచాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉన్నదని దానికోసం ప్రజలంతా ఐక్యమై పోరాటం చేయాల్సిన అవసరం భారత కమ్యూనిస్టు పార్టీ ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు జిల్లా కౌన్సిల్ సభ్యులు నరసింహారెడ్డి ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు సిపిఐ నాయకులు దేవనందం, జానకిరామ్, ఇమామ్, కృష్ణ, నాగేశ్ చారి యువజన నాయకుడు కీర్తి పాల్గొన్నారు

# రామాయంపేట వార్డు సభలో 'చేయి-కారు' లొల్లి.

- చెవిలో పూలు పెట్టుకుని బీఆర్ఎస్ నేత హైమద్ వినూత్న నిరసన.
- హామీల అమలుపై డిమాండ్.
- తిప్పికొట్టిన కాంగ్రెస్ కౌన్సిలర్ పుట్టి సందీప్, పార్టీ నేత డాకిస్వామి.
- మున్సిపాలిటీ వార్డు సభలో ఇరు వర్గాల పరస్పర ఆరోపణలు.
- కమిషనర్ రవీందర్ వివరణతో సద్దుమణిగిన వాగ్వాదం.

**రామాయంపేట, జూన్ 8 (సిరి న్యూస్)**





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం నాడు మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో నిర్వహించిన వార్డు సభలో కొద్దిసేపు కాంగ్రెస్ పార్టీ బిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే..రామాయంపేట మున్సిపాలిటీలో నిర్వహించిన వార్డు సభ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్ర రాజకీయ రచ్చకు దారితీసింది. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను నేటికీ నెరవేర్చలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపిటిసి ఎస్కే హైమద్చె విలో పూలు పెట్టుకుని సభకు హాజరై వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. దీంతో ఇరు పార్టీల నాయకుల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకుని సభలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

### చెవిలో పూలు పెట్టి ఓట్లు అడిగారు: బీఆర్ఎస్

బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ ఎస్కే హైమద్ చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలుపుతూ కాంగ్రెస్ తీరును ఎండగట్టారు.ఈయనతో పాటు సభకు వచ్చిన ఐరెని బాలు గౌడ్ కూడా సమస్యలపై నిలదీశారు. ఎన్నికల ముందు ప్రజల చెవిలో పూలు పెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని విమర్శించారు. "కళ్యాణలక్ష్మి పథకం కింద ఇస్తామన్న తులం బంగారం ఎప్పుడు ఇస్తారు? మహిళలకు రూ. 2500 జీవన భృతి ఏమైంది? వృద్ధులకు రూ. 4000, వికలాంగులకు రూ. 6000 పెన్షన్లు ఎప్పటి నుంచి అమలు చేస్తారు?" అని సభలో నిలదీశారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని, దీనిపై వార్డు సభ వేదికగా తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు.

### గత సర్కార్ నిర్లక్ష్యం వల్లే సమస్యలు. కౌన్సిలర్ పుట్టి సందీప్.

సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్ పుట్టి సందీప్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం చేతకానితనం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ఒక సమస్య కూడా పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. దీంతో సమావేశంలో మాజీ ఎంపీటీసీ హైమద్, కౌన్సిలర్ పుట్టి సందీప్ ల మధ్య మాట మాట పెరిగింది. రెండు పార్టీల నాయకులు విమర్శలు చేసుకున్నారు. బి ఆర్ ఎస్ హాయంలో రామాయంపేట పట్టణం పూర్తిగా వెనుకబడిపోయిందనీ, ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం తాము పని చేస్తున్నామని, అందుకే ప్రజలు మమ్మల్ని ఎన్నుకున్నారని కౌన్సిలర్ పుట్టి సందీప్ తెలిపారు.

### ఐదేళ్లలో అన్ని హామీలు నెరవేరుస్తాం: కాంగ్రెస్

బీఆర్ఎస్ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతే బలంగా తిప్పికొట్టారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అసమర్థత వల్లే రామాయంపేట పట్టణంలో ఆశించిన అభివృద్ధి జరగలేదని అధికార కాంగ్రెస్ పార్టీ నేత డాకిస్వామి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను ఇప్పటికే విజయవంతంగా అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. తమ ప్రభుత్వానికి ఇంకా రెండున్నర సంవత్సరాల గడువు ఉందని, ఐదేళ్ల కాల పరిమితిలో తులం బంగారంతో పాటు రూ. 2500 భృతి, పెంచిన పెన్షన్లను కచ్చితంగా అందిస్తామని స్పష్టం చేశారు. గతంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని బీఆర్ఎస్ నేతలకు తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.ఈ క్రమంలో మైకుల కోసం, పరస్పర ఆరోపణల కోసం ఇరువర్గాల నాయకులు వాగ్వాదానికి దిగడంతో వార్డు సభ కాసేపు స్తంభించిపోయింది. మున్సిపల్ కమిషనర్ రవీందర్ జోక్యం చేసుకుని ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది.



# మృగశిర కార్తెతో చేపలకు భారీ డిమాండ్

- గ్రామాలు, పారిశ్రామికవాడలో సందడి
- అధిక ధరలకైనా కొనుగోలు చేసిన ప్రజలు

**గుమ్మడిదల, జూన్ 8( సిరి న్యూస్):**



మృగశిర కార్తె ప్రారంభం సందర్భంగా సోమవారం చేపలకు భారీ డిమాండ్ నెలకొంది. వర్షాకాల ప్రారంభానికి సూచికగా భావించే మృగశిర కార్తె సందర్భంగా సంప్రదాయాన్ని పాటిస్తూ ప్రజలు పెద్ద ఎత్తున చేపలను కొనుగోలు చేశారు. దీంతో ఉదయం నుంచే గ్రామాలు, కాలనీలు, మార్కెట్ ప్రాంతాల్లో సందడి వాతావరణం కనిపించింది. సాయంత్రానికి చేపలు దొరకవేమోనన్న ఆందోళనతో పలువురు ఉదయం నుంచే చేపల కొనుగోలుకు ఆసక్తి చూపారు. సమీప చెరువుల నుంచి మత్స్యకారులు తాజా చేపలను తీసుకురాగా, ప్రజలు పోటీపడి కొనుగోలు చేశారు. గుమ్మడిదల పారిశ్రామిక వాడలో మృగశిర కార్తెను పురస్కరించుకుని చేపల విక్రయాలు జోరుగా సాగాయి. చేపల ధరలు సాధారణ రోజుల కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, సంప్రదాయాన్ని కొనసాగించాలనే ఉద్దేశంతో ప్రజలు వెనుకాడకుండా కొనుగోలు చేశారు. చేపల విక్రయ కేంద్రాల వద్ద ఉదయం నుంచే జనసందోహం కనిపించింది. మహిళలు, యువకులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో చేపలను కొనుగోలు చేస్తూ కనిపించారు.అదేవిధంగా, మృగశిర కార్తె సందర్భంగా ఇంగువ బిళ్లం తినే సంప్రదాయాన్ని కూడా ప్రజలు కొనసాగించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా కుటుంబ సభ్యులంతా ఈ ఆచారాన్ని పాటిస్తూ సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇచ్చారు. మృగశిర కార్తె సందర్భంగా చేపల కొనుగోలు, ఇంగువ బిళ్లం సేవనం వంటి సంప్రదాయాలు ఇప్పటికీ ప్రజల జీవితాల్లో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయని ఈ సందర్భంగా స్పష్టమైంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ పండుగ వాతావరణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

- కానుకుంటలో బడిబాట కార్యక్రమం
- ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఉపాధ్యాయులు

**గుమ్మడిదల, జూన్ 8( సిరి న్యూస్):**




ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కానుకుంట జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు నిరజ కోరారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు కలిసి గ్రామంలోని వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ ప్రైవేట్ స్కూల్ వద్దు- గవర్నమెంట్ స్కూల్ ముద్దు అనే నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. అనంతరం ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న విద్యా సదుపాయాలు, మౌలిక వసతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నిరజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధనతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ విద్య వంటి అనేక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామంలోని ప్రతి బాలబాలిక విద్యకు దూరం కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. బడిబాట కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కుమ్మరి వెంకటేష్, రాజేశ్వరి, సుజాత, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో కట్ట మైసమ్మ..

- నల్ల పోచమ్మ కు బోనాల ఊరేగింపు..

**రామాయంపేట, జూన్ 8 (సిరి న్యూస్)**



రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో సోమవారం కట్టమైసమ్మ బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మృగశిర కార్తె సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ సంప్రదాయ ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో రైతులు, భక్తులు పాల్గొన్నారు.ఉత్సవాల్లో భాగంగా రైతులు తమ ఇళ్లలో ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాన్ని మట్టి కుండల్లో తీసుకొని గ్రామ వీధుల గుండా ఊరేగింపుగా తరలించారు. డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, మహిళల కోలాహలం మధ్య ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగింది. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కట్టమైసమ్మకు నైవేద్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తుల రాకపోకలతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు.

**ఘనంగా నల్ల పోచమ్మ బోనాలు.**

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు ఎస్సీ కాలనీలో నల్ల పోచమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం మృగశిర కార్తె పురస్కరించుకొని నిర్వహించే నల్ల పోచమ్మ బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. మహిళలు మట్టికుండలో అమ్మవారికి నైవేద్యం తీసుకొని, డప్పు చప్పుళ్ళు పోతరాజుల విన్యాసాల మధ్య బోనాల ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి శుభకార్యాల ఆహ్వాన పత్రికలు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల వినతులను స్వీకరించిన**

### కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి సిరి న్యూస్ జూన్ 8**

షాపూర్ నగర్ లోని వారి నివాసంలో నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక ప్రజలు పలు మౌలిక సమస్యలపై కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం మరియు అంతర్గత రోడ్లు, డ్రైనేజీ మరియు మంచి నీటి సరఫరా, సమస్యలపై కలిసి వినతి పత్రాలను అందించారు.మహాదేవపురం డివిజన్ కి చెందిన ప్రసాద్ దుగ్యాల మాజీ ఎమ్మెల్యే పై ఉన్న అభిమానం తో ప్రత్యేకంగా చేయించిన ఫోటోను బహూకరించారు...కాంగ్రెస్ అనుబంధ సంఘం INTUC లో పదవులు పొందిన వారు మాజీ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి సహకరిస్తాం.

### మున్సిపల్ చైర్పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ.




**సదాశివపేట.జూన్ 8. (సిరి న్యూస్)**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సదాశివపేట పట్టణంలోని 6వ వార్డులో కౌన్సిలర్ నాగుల మానెమ్మ అధ్యక్షతన వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ హాజరై మాట్లాడారు. కౌన్సిలర్ మణెమ్మ, విజయ్ కుమార్ లు వార్డులో నెలకొన్న సమస్యలను తెలిపారు. వార్డులో మురికి కాలువలు, సిసి రోడ్డు వేయాలని కోరారు. 11 కెవి విద్యుత్ లైన్లు ప్రమాదకరంగా ఇండ్లపై ఉన్నాయని వాటిని తొలగించాలన్నారు. నర్సరీలో పెద్దగా పెరిగినటువంటి నీలగిరి చెట్లు గాలివానకు ఇండ్లపై పడుతున్నాయని వాటిని తొలగించాలని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు.

**మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ గారి అత్తమ్మ పాలకుర్తి సులోచన సంవత్సరికంలో పాల్గొన్న**

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి సిరి న్యూస్ జూన్ 8**

మేడ్చల్లోని లక్ష్మీ గార్డెన్స్ లో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంవత్సరికం ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది

# గుట్టల్లో చెత్త దహనం యథేచ్ఛగా..

### స్పందించని అధికారులు



**మునిపల్లి, జూన్ 8 (సిరి న్యూస్):**



మునిపల్లి మండలంలోని కంకోల్, లింగంపల్లి శివార్లలో ఉన్న గుట్టల్లో చెత్తను అక్రమంగా డంప్ చేసి తగులబెడుతుండటంతో భారీగా పొగలు వ్యాపిస్తున్నాయి. రోజుల తరబడి ఎగిసిపడుతున్న పొగలు, దుర్వాసనతో స్థానిక ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గుట్టల్లో పేరుకుపోయిన చెత్తలో ప్లాస్టిక్, రసాయన వ్యర్థాలు ఉండటంతో వెలువడుతున్న పొగ పర్యావరణానికి హానికరంగా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.జాతీయ రహదారి ఎన్హెచ్-65పై ప్రయాణించే వారికి సైతం ఈ పొగలు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఈ అంశంపై సంబంధిత పర్యావరణ శాఖ అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించినప్పటికీ స్పందన రాలేదని, అనంతరం వాట్సాప్ ద్వారా సమాచారం పంపగా సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు తెలియజేయాలని మాత్రమే సూచించినట్లు స్థానికులు తెలిపారు.వెంటనే సంబంధిత శాఖలు స్పందించి గుట్టల్లో జరుగుతున్న చెత్త దహనంపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు పర్యావరణానికి హాని కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- వార్డు సభలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్
- బొంతపల్లి, వీరన్నగూడెంలో వార్డు సభలు నిర్వహణ

**గుమ్మడిదల, జూన్ 8 (సిరి న్యూస్):**




ప్రజల నుంచి వచ్చే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు చేపడతామని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వీరన్నగూడెం 10వ వార్డు, బొంతపల్లి 16, 17, 20, 21, 22 వార్డులకు సంబంధించిన వార్డు సభలను సోమవారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ దశరథ్ ఆధ్వర్యంలో, మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సభల్లో ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా రైతు సమస్యలు, సర్వే నంబర్లకు సంబంధించిన అంశాలు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, రహదారుల అభివృద్ధి, ఇతర మౌలిక సదుపాయాల కల్పన వంటి పలు సమస్యలను ప్రజలు ప్రస్తావించారు. చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను నమోదు చేసి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషిస్తామని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన సేవలు అందించేందుకు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు షేక్ గౌసియా, చప్పటి పద్మ, గిద్దె విజయలక్ష్మి, శ్రీచార్జం చక్రపాణి, సద్ది జైపాల్ రెడ్డి, సురభి కుమార్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# కోతుల బెడద లేకుండా చేస్తాం

- మున్సిపల్ చైర్మన్ లక్ష్మీరాజు యాదవ్


**నర్సాపూర్ జూన్ 08, (సిరి న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాలలో భాగంగా సోమవారం నర్సాపూర్ పురపాలక సంఘం పరిధిలో 4,6,12,13 వార్డులలో సభలు నిర్వహించారు మున్సిపల్ కమిషనర్. సాయికుమార్ ఆధ్వర్యంలోమున్సిపల్ చైర్ పర్సన్ మాచునూరి లక్ష్మి రాజు యాదవ్ అధ్యక్షతన వార్డులలో సభలు నిర్వహించారు ప్రభుత్వం చేపట్టిన వివిధ అభివృద్ధి పథకాలు పురపాలక సంఘం ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు , తడి చెత్త పొడి చెత్త వేరుచేయుట ఇతర అంశములపై వార్డు ప్రజలకు వివరించారు. ముఖ్యంగా పట్టణంలో కోతుల బెడద లేకుండా కోతులను పట్టుకొని అడవులలో వదిలే కార్యక్రమం చేపట్టామని అన్నారు వార్డులలో ఉన్న సమస్యలను ప్రజలు అధికారులకు వివరించారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ బుచ్చేష్ యాదవ్ కౌన్సిలర్లు ఎర్రగొళ్ల రాజమణి సమీనా బేగం మేనేజర్ వైట్ల మధుసూదన్ వార్డు అధికారులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది, సంబంధిత వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.




# చివరి దశలో ధాన్యం కొనుగోళ్లు

- 95 శాతం ధాన్యం కొనుగోళ్లు పూర్తి.
- అకాల వర్షా ల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- జిల్లా వ్యాప్తంగా 82,251 మంది రైతుల నుంచి 3,80,358 .240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు.
- 65,394 మంది రైతులకు 694,32 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి.
- జిల్లా వ్యాప్తంగా 268 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేత.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



**మెదక్ జూన్,08(సిరిన్యూస్)**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు 95 శాతం పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.సోమవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..చివరి దశలో ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నామని, అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా 82,251 మంది రైతుల నుంచి 3,80,358 .240 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి,65,394 మంది రైతులకు 694,32 కోట్ల రూపాయలు చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 268 ధాన్యం కొనుగోలు కేంద్రాలు మూసివేసినట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు పూర్తి అయిన కేంద్రాల్లోని సిబ్బంది, వాహనాలు, హమాలీనీ ధాన్యం కొనుగోళ్లు నడుస్తున్న కేంద్రాల్లో ఉపయోగించాలని అధికారులను ఆదేశించారు.అధికారులు అప్రమత్తంగా ఉండి త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,సివిల్ సప్లై శాఖ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు,ఆర్డీవోలు, తహశీల్దార్లు,ధాన్యం సేకరణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐదు పూర్వ ప్రాథమిక పాఠశాలలు మంజూరు

**గుమ్మడిదల, జూన్ 8 ( సిరి న్యూస్):**

చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించాలనే లక్ష్యంతో గుమ్మడిదల మండలానికి ఐదు పూర్వ ప్రాథమిక పాఠశాలలను మంజూరు చేసినట్లు మండల విద్యాధికారి పాలీనా తెలిపారు. 2026–27 విద్యా సంవత్సరానికి గాను మండల పరిధిలోని కానుకుంట, బొంతపల్లి, గుమ్మడిదల, నాగిరెడ్డిగూడెం, వీరారెడ్డిపల్లి గ్రామాలలో పూర్వ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. ఈ పాఠశాలల నిర్వహణ కోసం ప్రతి పాఠశాలలో ఒక ఇన్‌స్ట్రక్టర్‌తో పాటు ఒక ఆయాను నియమించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను మండల విద్యాధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్మీడియట్ లేదా దానికి సమానమైన అర్హతతో పాటు ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ లేదా ప్రాథమిక విద్యకు సంబంధించిన అర్హతను కలిగి ఉండాలని తెలిపారు. ఆయా పోస్టుకు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని పేర్కొన్నారు. ఎంపిక ప్రక్రియలో సంబంధిత గ్రామానికి చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆ గ్రామంలో అర్హులైన అభ్యర్థులు అందుబాటులో లేని పక్షంలో అదే గ్రామ పంచాయతీ, మండలం లేదా జిల్లా పరిధిలోని అభ్యర్థులను పరిగణనలోకి తీసుకుంటారని వివరించారు.



ఎంపికైన ఇన్‌స్ట్రక్టర్లకు నెలకు రూ.8,000 గౌరవ వేతనం, ఆయాలకు రూ.6,000 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన చేపట్టబడతాయని మండల విద్యాధికారి పాలీనా స్పష్టం చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

**మెదక్ జూన్,08(సిరిన్యూస్)**



వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిల అభివృద్ధి ద్వారా మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని పిల్లి కొట్టాల్ ఏరియాలో గల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జి జి హెచ్ ఎస్ సూపరిండెంట్ డాక్టర్ సునీత, ఆధ్వర్యంలోనిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆర్ఎంఓ డాక్టర్ షర్మిల, జి జి హెచ్ ఎస్ ఆర్ ఎం ఓ రేవతి డి సి హెచ్ ఎస్ శివదయాల్, ప్రిన్సిపల్ నితిన్ కాబ్రా హెచ్ ఓ డి జనరల్ మెడిసిన్ డాక్టర్ రవీంద్ర కుమార్, డాక్టర్ రాజేశ్వరి , మత్తు వైద్య నిపుణురాలు డాక్టర్ పావని, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు. బోస్ రాజశేఖర్ , బోని, కౌన్సిలర్ విశ్వం లతో కలిసి ఆసుపత్రుల అభివృద్ధి సంఘం సమావేశానికి జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణ కేంద్రం ఆసుపత్రి అభివృద్ధి పనులకు గాను అవసరమైన బడ్జెట్ కేటాయింపు కొరకు ప్రతిపాదించడం జరిగిందని, ఇందులో భాగంగా ఆసుపత్రి ఇన్ఫ్రాస్ట్రక్చర్, సిబ్బంది నియామకం, ఆసుపత్రి నిర్వహణ, అంబులెన్స్ ఇతర అంశాలకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో శస్త్ర చికిత్స, వైద్య పరికరాలు, పెండింగ్ బిల్లుల కోసం చర్చించడం జరిగిందన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని, ఆ దిశగా నర్సులు, ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణ అందించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలోని వార్డులు, పరిసర ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, , ఆసుపత్రిలో ప్రజా ప్రయోజనకరంగా అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని తెలిపారు.అనంతరం నూతనంగా నిర్మించి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి, వైద్యాధికారులకు పలు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి

**శివంపేట జూన్ 8 (సిరి న్యూస్ )**



చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఎదుల్లాపూర్ గ్రామంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం లింగాయపల్లి తండాకు చెందిన గుగులోత్ భిక్షపతి(38) గత 15 ఏళ్లుగా శివ్వంపేట మండలం బోజ్య తాండాలో నివాసం ఉంటున్నాడు. సోమవారం ఎదుల్లాపూర్ శివారులోని తుర్కవాని చెరువులో చేపల వేటకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు కాంగ్రెస్ శ్రేణులతో బయలుదేరిన మాజీ.శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జూన్ 8 సిరి న్యూస్**

మియాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు తన నివాసం నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి బాచుపల్లి ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను నేటితో పరిష్కారం కానున్నదన్నారు,సుమారు 150 కోట్ల రూపాయలతో నిర్మించిన బాచుపల్లి ఫ్లైఓవర్ రేపటినుండి ప్రజలకు అందుబాటులోకి రావడం అభినందనీయమని, అదేవిధంగా సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని శంకుస్థాపన నేపథ్యంలో స్థానిక సైబరాబాద్ ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలి

జిల్లా అదనపు కలెక్టర్ నగేష్.

**మెదక్ జూన్,08(సిరిన్యూస్)**

ప్రజావాణి అర్జీలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి దరఖాస్తులు సమర్పించారు.ప్రజావాణి దరఖాస్తుల్లో పెన్షన్లు 15, భూభారతి 24, ఇందిరమ్మ ఇండ్లు 15, ఇతర 40, మొత్తం 94 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ప్రజలు సుదూర ప్రాంతాల నుండి వచ్చి సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిష్కరించి న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

ప్రజల సమస్యలు విన్న జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.

అందిన ఫిర్యాదులపై సత్వర చర్యలకు అధికారులకు ఆదేశాలు.

**మెదక్ జూన్, 08(సిరిన్యూస్)**



ప్రజలకు న్యాయం చేయడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడు ముందుంటుందని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస రావు పేర్కొన్నారు. సోమవారం మెదక్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారునితో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అందిన ఫిర్యాదులను పరిశీలించి, వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత సీఐలు, ఎస్ఐలకు ఆదేశాలు జారీ చేశారు. కొన్ని ఫిర్యాదుల విషయంలో సంబంధిత ఎస్‌హెచ్‌వోలతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు న్యాయం చేయడంలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ తెలిపారు. ఎలాంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా పోలీసు అధికారులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు. చట్ట ప్రకారం ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి బాధితులకు న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం లభిస్తోందని, దీంతో పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతోందని ఎస్పీ తెలిపారు.

## ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించాలి.

అదనపు కలెక్టర్ నగేష్



**రామాయంపేట, (చేగుంట) జూన్ 8 (సిరి న్యూస్)**

గ్రామాల్లో ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిష్కరించేందుకు గ్రామ సభలు సమర్థవంతమైన వేదికగా నిలుస్తాయని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సోమవారం చేగుంట మండల కేంద్రంలోని గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలో జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామ సభలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామ సభల ద్వారా గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకొని త్వరితగతిన పరిష్కరించే అవకాశం కలుగుతుందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నమోదు ప్రక్రియ, ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు పంటల సేద్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పారిశుధ్యం, కాలుష్య నియంత్రణ, సురక్షిత తాగునీటి నిర్వహణ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వెండి గ్లాసులో నీళ్లు తాగితే జరిగేది ఇదే..!



**ఆహారం మన ఆరోగ్యం అని వైద్యులు చెప్తారు. మనం ఆహారం ఎందులో తింటున్నాం.. ఎలా తింటున్నాం అన్న అంశాలు కూడా మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని ఆయుర్వేద నిపుణుల మాట. అందుకే గతంలో అరటి ఆకులో ఆహారం వడ్డించుకుంటే.. నీళ్లు తాగడానికి కూడా రాగి, వెండి గ్లాసులు వినియోగించేవారు. ఇవి మన ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపుతాయని పెద్దలు అంటారు. అసలు ఇంతకీ ఆహారం తీసే సమయంలో గట్టిగా ఒక నిమిషం కూడా వాడని వెండి గ్లాసులు మన ఆరోగ్యాన్ని ఎలా ప్రభావం చేస్తాయి. వెండి పాత్రలు వినియోగిస్తే ఎంతో ఉపయోగకరమనే.. శిశువులకు వెండి పాత్రల్లోనే ఆహారం పెట్టడం, ఉగ్గు పోయడం చేసేవారు. కానీ నీళ్లను వెండి గ్లాసుల్లో తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. అవేంటంటే.**



**వ్యాధులపై పోరాడుతుంది**

వెండి పాత్రలో తినడం వల్ల జీవక్రియ బాగా పెరుగుతుంది మరియు రోగనిరోధక శక్తి బలపడుతుంది. అంతేకాకుండా, వెండి పాత్రలలో తినడం వల్ల అనేక వ్యాధులు రాకుండా నివారిస్తుందని నిరూపించబడింది. వెండి దాని లోహ స్వభావం పరంగా చల్లగా ఉన్నప్పటికీ, వ్యాధులతో పోరాడటానికి సహాయపడే ఖనిజాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. నిజానికి, వెండి గ్లాసులో నీరు త్రాగడం వల్ల పిల్లలను కాలానుగుణ సమస్యల నుండి రక్షించడంలో సహాయపడుతుందని గమనించబడింది.

**న్యాచురల్ ఫిల్టర్..**

వెండి పాత్రలలో ఖనిజాలు ఉండటం నీటిని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఏ రకమైన కల్తీ పదార్థాలతోనైనా పోరాడుతుంది. అందువల్ల, వెండి పాత్రలలో నీరు త్రాగడం ఎల్లప్పుడూ మంచిది.

**మెదడు శక్తిని పెంచుతుంది**

వెండి సారాల్ని అనేక ఆయుర్వేద ఔషధాలలో క్రియాశీల పదార్థంగా ఉపయోగిస్తున్నారు. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా, వయసు పెరుగుతున్న కొద్దీ మెదడు శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. అందువల్ల, పిల్లలను ఆరోగ్యంగా ఉంచడానికి వెండి పాత్రల్లో తినిపించడం ఉత్తమ మార్గం.

**వెండి గ్లాసులో నీళ్లు తాగడం శరీరానికి అంత మంచిదా?**

ఆయుర్వేదం ప్రకారం, శరీరం అనేది మూడు దోషాల యొక్క ప్రత్యేకమైన కలయిక. కఫం, పిత్తం మరియు కఫం. వెండి గ్లాసుల్లో నీళ్లు తాగడం వల్ల అదనపు పిత్తం చల్లబడి సమతుల్యం అవుతుందని చెబుతారు. పేగు ఆరోగ్యానికి అంతరాయం కలిగించే హానికరమైన బ్యాక్టీరియాను చంపుతుంది. వెండి గ్లాసులో నీళ్లు తాగడం వల్ల రక్తాన్ని శుద్ధి చేయడం, విషపదార్థాలను బయటకు పంపడం మరియు మొత్తం జీవక్రియ మెరుగుపడుతుందని చెబుతారు. మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి మరియు ఫ్రీ రాడికల్ నష్టం నుండి కాపాడుతుంది. ఇది పార్కిన్సన్స్ మరియు అల్జీమర్స్ వంటి న్యూరోడీజెనరేటివ్ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది

**శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి**

వెండికి సహజంగా చల్లబరిచే లక్షణాలు ఉండటం వల్ల శరీరంలోని అదనపు వేడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా వేడి వాతావరణంలో, వెండి కప్పు నుండి నీరు త్రాగడం వల్ల శరీర అంతర్గత ఉష్ణోగ్రతను నిర్వహించడానికి మరియు శరీరాన్ని చల్లగా ఉంచుతుంది.

**యాంటీ బాక్టీరియల్ లక్షణాలు**

వెండికి యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయని చెబుతారు. ఈ లక్షణాలు నీటిలోని హానికరమైన బ్యాక్టీరియా మరియు వ్యాధికారకాలను నాశనం చేస్తాయి, దానిని సురక్షితంగా చేస్తాయి.

**పీహెచ్ స్థాయిలు బ్యాలెన్స్ చేస్తాయి..**

మీరు వెండి కప్పు నుండి నీరు త్రాగినప్పుడు, అది శరీరంలో ఆల్కలీన్ వాతావరణాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది. దీనివల్ల ఆమ్లత్వం తగ్గుతుందని చెబుతున్నారు.



# జిహ్వాని జివ్వుమనిపించే అక్కీ రొట్టె..



ఆరోగ్యం కోసం యువత పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కారు. నాలుక లాగేస్తున్నా నచ్చిన ఆహారాన్ని తీసుకోకుండా డైటింగ్ చేస్తుంటారు. ఏమాత్రం తప్పటడుగు పడకుండా అనేక తిప్పలు పడుతుంటారు. ప్రతి పూట ఏం తినాలన్న విషయంపై తర్జనభర్జన పడి.. తమ డైట్‌కి తగ్గ చప్పటి ఆహారం తీసుకుంటుంటారు. అలాంటి వారికి కర్ణాటక స్టైల్ అక్కీలు అద్భుత ఆహారం. రుచికి రుచి.. ఆరోగ్యానికి ఆరోగ్యం అందించే ఆహారమే అక్కీలు. ఇవి చూడటానికి రాగి రొట్టెల తరహాలో ఉంటాయి. కానీ వీటిని కూరగాయలు, బియ్యప్పిండితో కలిపి తయారు చేస్తారు. ఇవి తిన్న తర్వాత కడుపు చాలా లైట్‌గా కూడా ఉంటుంది. అల్పాహారంగా బెస్ట్ ఫుడ్. ఇవి గ్లూటెన్ ఫ్రీ కూడా. ఇందులో ఉండే బియ్యప్పిండి వల్ల కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా లభిస్తాయి. తక్షణ శక్తిని అందిస్తాయి. సాంప్రదాయ పద్ధతిలో తయారుచేసిన అక్కి రోటీ తక్కువ కొవ్వు గల అల్పాహారం. కూరగాయలు, మసాలా దినుసులు జోడించడం వల్ల డైట్‌లో ఉన్నవారికి ఇది ఉత్తమమైనది. మరి వీటిని

**ఎలా తయారు చేసుకోవాలో చూద్దామా..**

కావాల్సిన పదార్థాలు: బియ్యం పిండి 2 కప్పులు, పావు కప్పు తురిమిన కొబ్బరి, ఉల్లిపాయ ఒకటి, రెండు మూడు మిరపకాయలు, కొత్తిమీర కొంచెం, కరివేపాకు రెండు రెబ్బలు, చిన్న అల్లం ముక్క, చెంచాడు జీలకర్ర, తగినంత ఉప్పు, నూనె.

తయారీ విధానం: ముందుగా ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, కరివేపాకు, అల్లం చిన్న ముక్కలుగా కోసుకోవాలి. ఒక పాత్ర తీసుకుని అందులో బియ్యప్పిండి వేయాలి. దానికి తరిగిన కూరగాయలను వేసుకోవాలి. ఇప్పుడు కొబ్బరి తురుము, జీలకర్ర పొడి, ఉప్పు వేయాలి. దీన్ని బాగా కలపాలి. కొద్దికొద్దిగా నీళ్లు పోస్తూ పిండిని మెత్తగా చేసుకోవాలి. చపాతీ పిండి కంటే పిండి కాస్త మెత్తగా ఉండనివ్వండి. దానికి ఒక చెంచా వంట నూనెను తప్పకుండా కలపండి. అప్పుడే మీరు చేసే రోటీ మెత్తగా ఉంటుంది. మూత మూసివేసి 10 నిమిషాలు ఉంచండి. అరటి ఆకుపై కొద్దిగా నూనె వేయండి. ఇప్పుడు పిండిని చిన్న బంతిని తీసుకోండి. మీ చేతితో సున్నితంగా నొక్కండి. అరచేతి

**వెడల్పు రోటీని తయారు చేయండి.**

ఇప్పుడు పాన్ వేడి చేయండి. దానిపై రోటీని ఉంచండి. నూనె వేసి రెండు వైపులా బాగా కాల్చాలి. కొబ్బరి చట్నీ లేదా ఊరగాయతో అక్కి రోటీని ఆస్వాదించండి. అక్కి రోటీలో క్యారెట్ తురుము కూడా వేసుకోవచ్చు. ఇది పిల్లల లంచ్ బాక్స్‌లకు కూడా చాలా బాగుంటుంది. అక్కి రోటీ నోరూరించడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇది క్యారెట్, కొబ్బరి, మసాలా దినుసులతో తయారుచేస్తారు కాబట్టి.. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది

# హోలీ మరకలు పోవట్లేదా.. ఇలా చేయండి..!



హోలీ అంటేనే రంగుల పండగ. మతాలకు అతీతంగా అంతా కలిసి జరుపుకునే ఉత్సవం. ప్రతి ఏడాది హోలీని దేశవ్యాప్తంగా అట్టహాసంగా జరుపుకుంటారు. హోలీ జరుపుకొనేటప్పుడు ఎంతో బాగున్నా ఆ తర్వాత రంగుల మరకలను పోగొట్టడం మాత్రం చాలా పెద్ద టాస్క్ అనే చెప్పాలి. బట్టలపై హోలీ రంగులు వేసిన గుర్తులు చెరగేవి కావని కొందరు కొత్త దుస్తులను కూడా పక్కనబడేస్తారు. ఇక ఒంటిపై పడినవి అయితే వాటిని పోగొట్టుకోవడానికి రకరకాల సబ్బులు, షాంపులు వాడేస్తారు. కానీ ఫలితం మాత్రం అంతంతమాత్రంగానే ఉంటుంది. అయితే వీటికి నిపుణులు కొన్ని చిట్కాలు చెప్తున్నారు. వీటిని పాటిస్తే హోలీ రంగుల మరకలను తొలగించడంలో మంచి ఫలితాలను అందుకోవచ్చని చెప్తున్నారు. మరి ఇంతకీ అవేంటో తెలుసా..

**ఆయిల్‌తో పోగొట్టండి..**

హోలీ ఆడిన తర్వాత నేరుగా నీటితో కడగకుండా.. స్నానం చేసే ముందు ఇంట్లో ఉండే ఏదో ఒక ఆయిల్ తీసుకుని.. శరీరమంతా మసాజ్ చేయండి. దీంతో చర్మానికి, బట్టలకు పట్టిన కలర్స్ వదులుతాయి.

**నిమ్మరసం**

నిమ్మకాయలోని ఆమ్ల స్వభావం బట్టల నుండి మరకను తొలగించడంలో సహాయపడుతుంది. డెనిమ్ సాధారణంగా నిమ్మరసంలో మరకను కేవలం 15 నుండి 20 నిమిషాల్లో నానబెడుతుంది, ఆ తర్వాత మీరు మీ చేతులతో ఆ ప్రాంతాన్ని సున్నితంగా స్క్రబ్ చేస్తే, మీరు మార్పును గమనించవచ్చు. కానీ, హోలీ దుస్తులను జాగ్రత్తగా విడిగా ఉతకండి ఎందుకంటే అవి మీ ఇతర దుస్తులపై కూడా మరకను కలిగిస్తాయి.

**వెనిగర్**

మరో సానుకూల చిట్కా ఏమిటంటే, 23 లీటర్ల చల్లటి నీటిలో అర కప్పు వెనిగర్ మరియు ఒక టీస్పూన్ వాషింగ్ పౌడర్ కలపడం. ఇక్కడ ఉన్న యాసిడ్ మీ డెనిమ్‌ల నుండి రంగును తీసివేసి వాటిని కొత్తగా మరియు తాజాగా చేస్తుంది. మీరు మీ ఇతర బట్టలకు కూడా ఇలా చేయవచ్చు, ఎందుకంటే వాటిపై తాజా మరకలు ఉండవచ్చు.

**నిమ్మకాయ – రాతి ఉప్పు..**

చర్మానికి అంటుకున్న హోలీ కలర్స్ ఒక పట్టాన వదలవు. కాబట్టి నిమ్మరసంలో కొద్దిగా రాతి ఉప్పు కలిపి.. రంగులు ఉన్న చోట అప్లై చేయండి. ఓ ఐదు నిమిషాలు ఆగిన తర్వాత నీటితో కడిగేయండి. నిమ్మ కాయలో ఉండే సిట్రిక్ యాసిడ్.. కెమికల్స్ మరకలను తొలగించడంలో బాగా పని చేస్తుంది.

**విండో క్లీనర్లు**

ఇది చాలా అరుదుగా వినిపించే ట్రిక్, కానీ ఇది ఇప్పుడు డెనిమ్‌ను ఎప్పటికన్నా ఎక్కువగా తయారు చేయగలదు. మీరు మీ డెనిమ్‌పై స్పష్టమైన అమ్మోనియా ఆధారిత స్ప్రేఅన్ విండో క్లీనర్‌ను ఉపయోగించాలి మరియు దానిని దాదాపు 1520 నిమిషాలు ఆ ప్రదేశంలో ఉంచండి. ఇప్పుడు, మరకను శుభ్రమైన గుడ్డతో తుడిచి, ఆపై శుభ్రం చేసి, బకెట్ నీటిలో కడిగి, ఫలితాన్ని చూడండి.

**బ్లీచ్ ఉపయోగించండి**

మీ బట్టలు తెల్లటి నీడలో ఉంటే, లేదా అవి డెనిమ్ అయితే, వాటిని క్లోరిన్ లేని బ్లీచ్ పౌడర్ లేదా ద్రవంతో గోరువెచ్చని నీటిలో నానబెట్టండి. వాటిని విడిగా ఉతికి ఆరబెట్టండి, తద్వారా రంగులు ఇతర బట్టలపై పడకుండా నిరోధించండి.

**మద్యం**

ఇది మీకు కొంచెం ఖరీదైన పరుగు కావచ్చు, దీనిలో మీరు మరకపై కొంత పలచని ఆల్కహాల్ రుద్ది, ఆపై చల్లటి నీటితో త్వరగా శుభ్రం చేసుకోవాలి. ఇప్పుడు, మీ డెనిమ్‌లను పూర్తిగా కడగండి, మరక మసకబారడం మీరు గమనించవచ్చు. వీటిని ఉపయోగిస్తే మరకలు మటుమాయం అవుతాయని కాదు.. కానీ మంచి ఫలితాలు వస్తాయి.



The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.